తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఎదురు దెబ్బలు తగిలినా ఆగని అమెరికా యుద్ధోన్మాదం

ఇటీవలి కాలంలో తమ ఆధిపత్యానికి సవాలు ఎదురవుతున్నదనే భయం అమెరికాను పట్టి పీడిస్తున్నది. అమెరికా ఆయుధ ఉత్పత్తిదారులు నిరంతరం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తత, రక్తపాతాన్ని కోరుకుంటారు. దానికి అనుగుణంగా అమెరికా ప్రభుత్వం పని చేస్తుంది. రానున్న పది సంవత్సరాల్లో పశ్చిమ పసిఫిక్, ఆసియాలో చైనా పెద్దదిగా ఉ ంటుందని, 2049 నాటికి మొత్తంగా సామర్థ్యంలో అమెరికా మిలిటరీని అధిగమించనుందని అమెరికా మిలిటరీ జాయింట్ చీఫ్ మార్క్ మిలే చెప్పాడు. చైనాతో పోరును దృష్టిలో వుంచుకొని అమెరికా రక్షణ బడ్జెట్‌ను పెంచుతున్నట్లు రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ చెప్పాడు. ఇటీవలి వరకు అమెరికా తొత్తుగా ఉన్న హొండూరాస్ ఆదివారం దానితో సంబంధాలను తెగతెంపులు చేసుకొని చైనాతో దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంది. ఇంతకు ముందున్న ప్రభుత్వం అమెరికా ప్రాపకం కోసం తైవాన్‌ను ఒక దేశంగా గుర్తించింది. ఇప్పుడు అక్కడ వామపక్ష శక్తులు అధికారానికి రావటంతో సీన్ రివర్స్ అయ్యింది. మారుతున్న బలాబలాలకు నిదర్శనంగా 2016 నుంచి ఇప్పటి వరకు తొమ్మిది దేశాలు తైవాన్‌ను వదలి చైనాతో సంబంధాలు పెట్టుకున్నాయి. హొండూరాస్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపిన అమెరికా చివరికి చేసేదేమీ లేక మీ నిర్ణయాన్ని గౌరవిస్తామని చెప్పింది. ఇటీవలి కాలంలో తమ ఆధిపత్యానికి సవాలు ఎదురవుతున్నదనే భయం అమెరికాను పట్టి పీడిస్తున్నది. అమెరికా ఆయుధ ఉత్పత్తిదారులు నిరంతరం ఎక్కడో ఒక చోట ఉద్రిక్తత, రక్తపాతాన్ని కోరుకుంటారు. దానికి అనుగుణంగా అమెరికా ప్రభుత్వం పని చేస్తుంది. రానున్న పది సంవత్సరాల్లో పశ్చిమ పసిఫిక్, ఆసియాలో చైనా పెద్దదిగా ఉంటుందని, 2049 నాటికి మొత్తంగా సామర్థ్యంలో అమెరికా మిలిటరీని అధిగమించనుందని అమెరికా మిలిటరీ జాయింట్ చీఫ్ మార్క్ మిలే చెప్పాడు. చైనాతో పోరును దృష్టిలో వుంచుకొని అమెరికా రక్షణ బడ్జెట్‌ను పెంచుతున్నట్లు రక్షణ మంత్రి లాయడ్ ఆస్టిన్ చెప్పాడు. రక్షణ సన్నద్ధతను కొనసాగించేందుకు జో బైడెన్ ప్రభుత్వం రికార్డు స్థాయిలో బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. దీనితో ప్రతి విభాగాన్ని సంసిద్ధం గావించవచ్చన్నారు. మొత్తం లక్ష కోట్ల డాలర్లను బైడెన్ సర్కార్ సిద్ధం చేసింది. మిలిటరీ ఎత్తుగడల గురించి కూడా మిలే, ఆస్టిన్ వెల్లడించారు. ఆర్థికంగా దిగజారుడును మిలిటరీ హింసాకాండ ద్వారా పూడ్చుకోవచ్చని అమెరికా భావిస్తున్నది. ఏ దేశంలోనూ లేని విధంగా చైనాలో సంపద, వృద్ధి జరుగుతున్నదని, చైనా సంపద ఎంతగా పెరిగితే అంతగా ప్రపంచ శక్తిగా ఎదుగుతుందన్న భయం అమెరికాకు పట్టుకుంది.సినిమాలు, టీవీ చిత్రాల ద్వారా అమెరికన్లకు ముప్పు ఎలా ఎటువైపు నుంచి వస్తున్నదో చూపటం అక్కడ జరుగుతున్నది. వాటిలో గతంలో రష్యన్లు, ఇతర అమెరికా వ్యతిరేకులను ప్రతినాయకులుగా చూపేవారు. వారి మీద అమెరికన్లలో ద్వేషం పుట్టించేవారు. ఇప్పుడు చైనా, ఇతర దేశాల వారిని కూడా ప్రధానంగా చూపుతున్నారు. దానిలో భాగంగానే ఇటీవల కొన్ని అమెరికా సంస్థలు, పార్లమెంటు లోని రిపబ్లికన్ పార్టీ సభ్యులు కొన్ని ఊహాజనిత యుద్ధ క్రీడలను కంప్యూటర్లలో సృష్టించి జనానికి చూపుతున్నారు. వాటి ప్రకారం 2025 నాటికి తైవాన్ అంశం మీద అమెరికా–చైనా పోరుకు తలపడతాయని, దానిలో చైనా ఓడిపోతుందని చిత్రించారు. ఇది హాలీవుడ్ సినిమా వంటిదే. వాటిలో అమెరికా సిఐఎ గూఢచారులను తెలివిగలవారిగా ఇతర దేశాల వారిని దద్దమ్మలుగా చిత్రిస్తారు. నిజానికి ఇంతవరకు ఏ ఒక్క యుద్ధంలోనూ అమెరికా గెలిచిన ఉదంతం లేదు. అమెరికా రిటైర్డ్ నావీ అధికారి మార్క్ మాంట్‌గోమరీ ఓర్లాండోలో రిపబ్లికన్ ఎంపీలకు చైనాతో పోరు అనే ఒక ఊహా చిత్రాన్ని చూపాడు. దానిలో వేలాది మంది అమెరికన్లు మరణిస్తారని, విమానవాహక నావలను ముంచివేస్తారని చిత్రించాడు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో మిలిటరీలో పని చేస్తున్న వారిలో 15 నుంచి 50 మంది లేదా దేశం మొత్తంగా ఐదు నుంచి ఇరవై వేల మంది ఒక వారంలో మరణిస్తారని చూపాడు. దానిలో తైవాన్ రక్షణకు అమెరికా దళాలు చైనా ప్రధాన ప్రాంతంపై ఎలా దాడి చేసేది, దాని నౌకలను ఎలా ముంచేది, మిలిటరీని ఎలా చక్రబంధం చేసేది, వివిధ కోణాల్లో జరిగే పర్యవసానాలను చూపారు. ఇలాంటి వాటిని బూచిగా చూపి అమెరికా తన దుర్మార్గాలకు జనం సమ్మతిని సృష్టించాలని చూస్తున్నది. ఉక్రెయిన్ మాదిరి కాకుండా తైవాన్ ఆక్రమణకు చైనా పూనుకుంటే నేరుగా అమెరికా మిలిటరీని దింపుతారా అన్న ప్రశ్నకు జో బైడెన్ అవును అని సమాధానమిచ్చాడు. ప్రజాబలం, పట్టుదలలో ఎంతో ఉన్నతంగా ఉన్నప్పటికీ మిలిటరీ రీత్యా అమెరికాతో 50 సంవత్సరాల నాడు వియత్నాం సరితూగే స్థితిలో లేదు. అయినా బతుకు జీవుడా అంటూ అమెరికా మిలిటరీ ఎలా పారిపోయిందీ ప్రపంచమంతా చూసింది. ఆఫ్ఘనిస్తాన్‌లో జరిగిందీ అదే. తాలిబాన్లకు సలాం కొట్టి అమెరికన్లు వెళ్లారు. అలాంటిది చైనాతో ఢకొనగలమని అమెరికన్లను నమ్మించేందుకు అక్కడి యుద్ధోన్మాదులు చూస్తున్నారు. "నూతన యుగంలో తైవాన్ సమస్య, చైనా పునరేకీకరణ" అనే పేరుతో 2022 ఆగస్టు పదవ తేదీన చైనా ఒక శ్వేత పత్రాన్ని ప్రకటించింది. తైవాన్ తనలో అంతర్భాగమే అని మరోసారి స్పష్టం చేసింది. ఒకే చైనా సూత్రానికి ఐరాస సాధారణ అసెంబ్లీ 2758వ తీర్మానం ద్వారా కల్పించిన చట్టబద్ధతపై ఎలాంటి సందేహం లేదని, ప్రపంచమంతటా గుర్తింపు పొందిందని దానిలో పేర్కొన్నారు. శాంతియుతంగా పునరేకీకరణ జరగాలని, తప్పనిసరైతే బలప్రయోగం తప్పదని కూడా స్పష్టం చేశారు. ఒకే దేశం–రెండు వ్యవస్థలనే విధానం కింద తైవాన్‌కు హామీ ఇస్తున్నట్లు తెలిపింది. చైనాపై ఒత్తిడి పెంచే పన్నాగంలో భాగంగానే నేడు ఉక్రెయిన్, రేపు తైవాన్ అన్న ప్రచారాన్ని అమెరికా ప్రారంభించింది. దేనికైనా సిద్ధమేనని చైనా కూడా స్పష్టం చేయదలచుకుంది. తాజాగా మిలిటరీకి అందచేసిన వాటితో సహా విన్యాసాల్లో భూ, సముద్ర, గగన తల అస్త్రాలన్నింటినీ బహిరంగంగానే చూపింది. ఉక్రెయిన్ సంక్షోభం తరువాత చైనా–రష్యా బంధం మరింతగా బలపడిన పూర్వరంగంలో చైనా మీద మరింతగా కేంద్రీకరించాలని అమెరికా గూఢచార సంస్థలు ఒక నిర్ణయానికి వచ్చాయి. దానికి ప్రతిగానే ఇటీవల జిన్‌పింగ్ మాస్కో వెళ్లి పుతిన్‌తో మరింత గట్టిగా బంధానికి తెరతీశాడు. ఏడు దశాబ్దాల నాడున్న చైనాకు నేటి చైనాకు ఏ విధంగానూ పోలికే లేదు. ఇరాన్–సౌదీ ఒప్పందాన్ని కుదిర్చి తన పలుకుబడి ఏమిటో ప్రపంచానికి చాటింది. ఇటీవల డేనియల్ ఎల్స్‌బర్గ్ బయటపెట్టిన పెంటగాన్ పత్రాల్లోని వివరాల ప్రకారం 1958లో తైవాన్ విలీనానికి పూనుకోవాలని మావో నిర్ణయించారని, దాన్ని గ్రహించిన అమెరికా వెంటనే తన సప్తమ నౌకా దళాన్ని దాడికి వీలైన దూరానికి పంపిందని స్పష్టమౌతోంది. ఒకవేళ మిలిటరీ తైవాన్‌ను కాపాడలేకపోతే అణ్వస్త్రాలను ప్రయోగించేందుకు అధ్యక్షుడు ఐసెన్ హోవర్ అనుమతి ఇచ్చాడు. తైవాన్ పాలకుడు చాంగ్‌కై షేక్‌ను, తైవాన్‌ను ఎలాగైనా కాపాడటం అమెరికాకు ప్రాముఖ్యత కలిగిన అంశం.

# ఘనంగా మహనీయుల వర్ధంతి

- చేగువేరా, కాన్షీరామ్ వర్ధంతి
- ప్రపంచ విప్లవ సేనాని చేగువేరా
- బహుజన చైతన్య దీపిక కాన్షీరామ్



వనపర్తి టౌన్, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రపంచ విప్లవకారుడు చేగువేరా 56వ వర్ధంతి, మరియు మాన్యవార్ కాన్షీరామ్ 17 వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజావాగ్గేయకరుడు రాజా రామ్ ప్రకాష్ మాట్లాడుతూ, చేగువేరా విప్లవాల జ్ఞాన తోట చైతన్య నిప్పు కణిక యువతరానికి స్ఫూర్తి చేగువేరా అర్జెంటీనా విప్లవకారుడు డాక్టరు ఇంజనీర్ విప్లవకారుడు బహుభాషా కోవిదుడు రచయిత కవి మేధావి దౌత్యవేత్త పరిపాలనాదక్షుడు విప్లవ కమ్యూనిస్టు ఉద్యమ నేతవిప్లవ కమ్యూనిస్టు మార్క్సిస్టు ఉద్యమనేత విప్లవ చరిత్ర కథానాయకుడు విప్లవంలో విరబూసిన గెరిల్లా యుద్ధం మార్గదర్శకుడు విప్లవ ఉ ద్యమ నాయకుడు చేగువేరా వ్యక్తిగత ప్రయోజనాలను పేరుప్రతిష్టలు కోరుకోలేదు అమెరికా ప్రజల ఆర్థిక రాజకీయ సాంఘిక నుంచి విముక్తి చేయాలనుకున్నాడు. ఎప్పుడు మరణం సమీపించిన స్వాగతం పలుకుతాం, అయితే యుద్ధభేరి మరో జీవి గా వినిపించాలి. చేతిలోని ఆయుధాన్ని మరో చేయి అందుకోవాలి అన్నాడు. పోరాట స్ఫూర్తి ప్రదాత చేగువేరా. మన్యవార్ కాన్షీరామ్ బహుజన చైతన్య దీపిక బహుజన స్ఫూర్తిప్రదాత బహుజనహక్కుల సాధకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మజ్యోతిరావుపూలే, రామస్వామి నాయకర్ నారాయణగురు ప్రబోధాలను రాజ్యాధికారం వైపు నడిపించి విజయాలు సాధించిన అటువంటి వ్యక్తి మాన్యశ్రీ కాన్షీరామ్. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన కుల నిర్మూలన ద్వారా అయినటువంటి బహు జనులకు రాజ్యాధికారం వైపు ప్రయాణం చేయాలని బహుజనులకు రాజ్యాధికారం అభివృద్ధి కోసంకాశ్మీర్ టు కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేసి జనచైతన్య చేసిన రాజకీయ దిగ్గజం మాన్యశ్రీ కాన్షీరామ్. నూటికి ఎనభై శాతం ఉన్న దళిత బహుజనులు చట్టసభల్లో ఎంపి ఎమ్మెల్యేలు గా లేకపోవడం ద్వారా దళిత బహుజన రాజకీయాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని భావించిన ముందుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగులను సమీకరించి ఏర్పాటు చేసి తద్వారా బిఎస్పి పార్టీని స్థాపించి బహుజన చైతన్యం చేసి దేశంలో బహుజన హక్కుల సాధన పై రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన రాజకీయ దురంధరుడు కాన్షీరామ్. ఓటు హమారా రాజు తుమారా చలేగా చలేగా అంటూ నినదించి బహుజన రాజ్యం వైపు ప్రయాణించిన రాజకీయ దురంధరుడు మాన్యశ్రీ కాన్షీరామ్ మహనీయుల అడుగు జాడలో బహుజనుల అందరూ నడవాలి వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని భవిష్యత్తులో బహుజన రాజ్యం రావడానికి కృషి చేయాలని, ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజుగిరి, రాజా చారి, గంధం నాగరాజు, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గద్వాల కృష్ణ, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, డిఎస్పి నాయకుడు వెంకటేష్, యుటిఎఫ్ జిల్లా నాయకుడు రంగస్వామి, పిఆర్టియు జిల్లా నాయకుడు గండు శివుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తగవుల వెంకటస్వామి, మరియు వివిధ సంఘల నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాధులు పరిష్కరించనిది గ్రీవెన్స్ ఎందుకు....?

- నిద్రావస్థలో జిల్లా కలెక్టర్ కార్యాలయం
- సమస్య పై జిల్లా కలెక్టర్ గారి కి వినతి పత్రం ఇచ్చి నెలరోజులు అవుతున్నా స్పందించని అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్





నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ స్వయంగా జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చి నెలరోజులు అవుతున్నా స్పందించకుండా ఇలాంటి గ్రీవెన్స్ లు రోజు పెట్టిన ఫలితం శూన్యం అవుతుందని తక్షణమే ఇప్పటికే నా స్పందించి సూర్యాపేట జిల్లా మంఠంపల్లి మండలం నుండి ప్రభుత్వ అధికారులను తప్పు దోవ పట్టించి ఆరోగ్య సమస్య అని చెప్పి అక్రమ డిప్యూటేషన్ పై నల్లగొండ జిల్లా నిడమానూరు కి వచ్చిన హెచ్డబ్లువో సత్యనారాయణ డిప్యూటేషన్ ను రద్దుచేయాలని మరియు నిడమానూరు నుంచి నల్లగొండ కు 45కి.మి దూరం ఇక్కడ స్థానికంగా వుండకుండా ఇతనికి నల్లగొండ పట్టణంలో మరో 3 హాస్టళ్లు ఇన్చార్జి గా ఇవ్వడం, అంటే సూర్యాపేట జిల్లా లో వున్నప్పుడు ఆరోగ్య సమస్య నల్లగొండ జిల్లా కేంద్రంలో 3, నిడమానూరు మండలం లో ఒక హాస్టల్ చూడగానే ఆరోగ్య సమస్య పరిష్కారం అయ్యిందా. డిప్యూటేషన్ పై వచ్చిన సత్యనారాయణ కు నల్లగొండ జిల్లా లో 4 హాస్టళ్ళు ఎలా కేటాయించారు. అని గత నెల సెప్టెంబర్ 12నుంచి నేటి వరకు స్థానికంగా ఎమ్మార్వో, ఆర్డీవో, ఏఎస్డబ్లుఓ, ఎస్సిడిడి, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు ఇచ్చి, మిర్యాలగూడ ఆపీసు ముందు ధర్నా చేశాం అయిన నల్లగొండ జిల్లా కార్యాలయంలోని అధికారులలో ఏలాంటి కదలికలు లేకపోవడం దేనికి నిదర్శనంమో అర్థం కావడంలేదు. సత్యనారాయణ నాలుగు హాస్టళ్ల పేరుతో సుమారు 150మంది విద్యార్థులు హాస్టల్ లో వుండకున్నా నెలలు తరబడి మెస్ బిల్లులు చేస్తున్నా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్న నల్లగొండ జిల్లా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కావునా ఇట్టి విషయం పై సమగ్ర విచారణ జరిపి తక్షణమే అతనిని సస్పెండ్ చేయాలని జిల్లా అధికారుల ఆలసత్వంపై కూడా చర్యలు తీసుకోవాలని తమరు పేద మధ్యతరగతి దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని చేతులు ఎత్తి ప్రార్థిస్తున్నాము. ఫిర్యాదు ఇచ్చిన వారు భారత విద్యార్థి ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ పోచంపల్లి





ములుగు, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): సోమవారం ములుగు పట్టణానికి చెందిన బీజేపీ పార్టీ ములుగు మండల మాజీ అధ్యక్షుడు, ఎంబీసీ కులాల ములుగు జిల్లా అధ్యక్షులు బాణాల రాజ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో చేస్తున్నటువంటి అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి రాజ్ కుమార్ కి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వీరితోపాటు వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ వెంకటాపూర్ మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు పల్లేర్ల సతీష్, బీజేపీ పార్టీ మండల మాజీ కార్యదర్శి బోడ నవీన్, బీజేపీ పార్టీ పాపయ్యపల్లి గ్రామ మాజీ కార్యదర్శి బోడ రాజేందర్, బీజేపీ పార్టీ మాజీ సీనియర్ నాయకులు జక్కినపెల్లి నర్సయ్య, గొట్టిముక్కల సుధాకర్ రెడ్డి, ఇజ్జిగిరి మహేందర్, మాజీ మహిళా సీనియర్ కార్యకర్తలు జక్కినపెల్లి రాజమ్మ, జక్కినపెల్లి దేవమ్మ బోడ కవితలు బీజేపీ పార్టీ నుంచి బీఆర్ఎస్ లో చేరడం జరిగింది. ఎమ్మెల్సీ పోచంపల్లి పార్టీలో చేరిన వారందరికీ కూడా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపిపి గంగ్రకోట శ్రీదేవి సుదీర్, మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ , ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు విజయరాం నాయక్, బైకాని సాగర్ , ఎంపిటిసి ముడుతనపల్లి మోహన్, దొడ్డెపల్లి రఘురాం, గంటల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ





యాచారం, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): యాచారం మండల కేంద్రం లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం ఎంపీపీ కొప్పుసుకన్య బాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతనంగా వివాహం జరిగినటువంటి 64 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ప్రజాప్రతినిధులు అధికారులతో కలసి పంపిణి చేసారు. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఎంఆర్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఐ రామకృష్ణ, తధితరులు పాల్గొన్నారు.

# చేగువేరా స్ఫూర్తితో సమస్యలపై పోరాటం: డివైఎఫ్ఐ



హనుమకొండ, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): ప్రపంచ విప్లవకారుడు చేగువేరా స్ఫూర్తితో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి డి.తిరుపతిలి పిలుపునిచ్చారు. హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్ లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేగువేరా 56వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ఉత్తేజం, విప్లవ చైతన్యం, సాహసం, క్రమశిక్షణ, పట్టుదల, తెగింపు, కష్టపడే తత్వం వీటన్నింటినీ కలిపి ఏర్పడే రూపం 'చే గువేరా'. ఆయన భూమిపై జీవించిన కాలం చాలా స్వల్పమే కానీ ప్రపంచ వ్యాప్తంగా యువతకు ఆ పేరు, ఆ రూపం ఒక ప్రేరణ, ఒక స్ఫూర్తి, ఒక మార్గం. ఆయన వైద్య, విద్య అభ్యసించి నప్పటికి మోటార్ సైకిల్ యాత్ర ద్వారా మనుషుల జబ్బులకు మూలం సమాజంలో ఉందని గ్రహించి సమాజ మార్పుకు నడుంబిగించారు క్యాస్ట్రోతో కలిసి క్యూబాను నియంతృత్వ పాలన నుండి విముక్తి చేయడానికి కృషి చేశారు. అమెరికన్ సామ్రాజ్య వాదాన్ని ఎదిరించే సింహంలా గర్జించారు. పేదల, పీడితుల, అణగారిన వర్గాల గొంతుక వినిపించారు. తన జన్మభూమి మీద విప్లవ సాధన కోసం క్యూబా విప్లవ ప్రభుత్వం ఇచ్చిన పెదవులు త్యాగం చేసి, భార్యా పిల్లలను వదిలి బొలివియా వెళ్లి విప్లవ సైన్యాన్ని నిర్మించి బొలివియా విముక్తి పోరాటం నడిపారన్నారు. చేగువేరా బొలివియాలో అమెరికా సామ్రాజ్యవాదానికి, దాని తొత్తు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటంతో బెంబేలెత్తి పోయిన అమెరికా సిఐఎను ప్రయోగించి బొలివియా సైన్యం సహకారంతో చే గువేరా ను 1967, అక్టోబర్ 9న దారుణంగా హత్య చేసింది. అయినా నేటికీ విప్లవ చిహ్నంగా యువతరం గుండెల్లో నిలిచిపోయి ఉన్నారు. తను బతికున్న కాలం కంటే నేడు సామ్రాజ్యవాదులను, దోపిడీదారులను మరింత ఎక్కువగా భయపెడుతున్నారు. అందుకే చే గువేరా విప్లవ కెరటం దానికి విరామం ఉండదు, అలసట ఉండదు, ఎగసిపడుతూనే ఉంటుంది. కావున పేద ప్రజల కోసం వారి హక్కుల కోసం, పోరాడటమే చేగువేరాకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, అనంతగిరి దేవేందర్, లింగాల ప్రణయ్, రాచపూడి యువన్ పాల్గొన్నారు.

# విడతల వారీగా గ్రామాల అభివృద్ధి



- మంచాల జడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలంలోని ఆగపల్లి గ్రామంలో జడ్పీటీసీ నిధులుతో మంజూరైన సీసీ రోడ్డు ముక్కెరి శంకరయ్య ఇంటి నుండి గోసుల సుక్కాలు ఇంటి వరకు సీసీ రోడ్డు పనులను మంచాల మండలం జడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గోసుల జంగయ్య తో కలిసి ప్రారంబించారు. ఈ యొక్క కార్యక్రమం లో వార్డు సభ్యులు ప్రేమలత, వంగూరి పద్మ, శ్రీనివాస్, యాదయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాబురావు, యాదమ్మ, బాలయ్య, కల్పన, లావణ్య, బాలశివుడు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కారోబార్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత బీఆర్ఎస్ కు ప్రజలే బుద్ధి చెబుతారు

**- ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్**



పెబ్బేరు, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): మోసపూరిత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో, వనపర్తి నియోజకవర్గంలో బీజేపీ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా రంగాపురం గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. 9 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో ఒక్క అవినీతి ఆరోపణలు కూడా లేదని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుందన్నారు. మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అమరుల ఆకాంక్ష నెరవేరాలంటే బీజేపీ పార్టీ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తప్పుడు మనుషుల చేతుల్లోకి వెళ్లినప్పుడు పౌరులు, సమాజం పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మొగిలి రఘు, నరసింహ్మా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన పాఠశాల భవనం ప్రారంభం



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సూచన మేరకు సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని ఎంపీపీ కృపేష్ తో కలిసి సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ గా ఎన్నికైనప్పటినుండి గ్రామంలో తాగునీటి అవసరాల కోసం 15 లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్ నెలకొల్పి ఉచితంగా మంచినీరు అందజేయడం జరిగిందని అలాగే రైతు వేదిక కొరకు 15 లక్షల రూపాయలు వెచ్చించి ప్రహరీ గోడ నూతన హంగులను ఏర్పాటు చేయడం దాతల సహాయంతో రెండు పోచమ్మ గుళ్ళకు కాను 30 లక్షల రూపాయలు సొంత ఖర్చులతో 35 లక్షల రూపాయలతో మల్లన్న గుడిని నిర్మించారు. జనరల్ స్మశాన వాటిక కొరకు 16 లక్షలు వెచ్చించి వెయిటింగ్ హాలు నిర్మించడం జరిగింది అని ట్రాక్టర్ ట్యాంకర్ ట్రాలీ కోసం 9 లక్షల 50 వేల రూపాయలతో గ్రామపంచాయతీకి అందివ్వడం జరిగిందన్నారు. పల్లె ప్రకృతి వనానికి సర్పంచ్ సోదరుడైన బూడిద నందా రెడ్డి నాలుగు లక్షల రూపాయలతో ఫెన్సింగ్, గేటు ఏర్పాటు చేయించారు. గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో శిధిలావస్థలో చేరిన భవనాలను కూలగొట్టి కొత్త హంగులతో నూతన భవనాలను నిర్మించి ప్రారంభోత్సవం చేయడం ఇందుకు గాను దాతలు సహాయంతో 25 లక్షల రూపాయలు సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి సొంత నిధులు 26 లక్షల రూపాయలు జడ్పిటిసి నిధుల నుండి నాలుగు లక్షల రూపాయలు పాఠశాల కలర్ ల కొరకు ఎంపీపీ నిధుల నుండి 3 లక్షల రూపాయలు కిచెన్ షెడ్డుకి ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, ఎస్ఎంసి చైర్మన్, కోఆప్షన్ సభ్యులు, కార్యదర్శి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కూర్మ సత్తయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, పిఆర్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, యాదగిరి గౌడ్, సంజీవరెడ్డి తధితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

**- ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్**

**- పాల్గొన్న ఎమ్మెల్యే గాదరి కిషోర్**










సూర్యాపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని గల నాగారం మండలం, ఇటూరు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్వాయి పాపన్న సినిమా హీరో, జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...సర్వాయి పాపన్న గౌడ్ మలిదశ ఉద్యమకారుడని, జనగామ జిల్లా ఖిలాషాపూర్ నుండి భువనగిరి ఖిల మీదుగా గోల్కొండ కోట వరకు ను రాజ్యాన్ని జయించిన రాజు అని, అలాంటి వ్యక్తి మన గౌడ కులానికి చెందిన వారు కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. పాపన్న గౌడ్ లాగా గౌడ సోదరులు పౌరుషం కలిగి ఉండాలని, గౌడులు రాజ్యాలు పరిపాలించాలని, గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకి సర్వాయి పాపన్న జిల్లాగా పేరు నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, గౌడ సంఘాల జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ కుమార్, సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్, గౌడ సంఘం నాయకులు బండి సాయన్న, గౌడ సంఘాల జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల నుంచి గౌడ సోదరులు పాల్గొన్నారు.

# లంచాలు తీసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని గండి

**- నకిలీ ఎల్ అర్ ఎస్ లను సృష్టించి ఫైలు తయారు చేస్తున్న టౌన్ ప్లానింగ్ లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ప్రజావాణిలో ఫిర్యాదు**

**- అఖిలపక్ష ఐక్యవేదిక**





వనపర్తి టౌన్, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): వనపర్తి కేంద్రంలో లంచాలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులను సస్పెండ్ చేసి జైల్లో పెట్టాలని అలాగే నకిలీ ఎల్ ఆర్ ఎస్ లను సృష్టిస్తున్న సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, కొన్నాళ్లుగా రామ్ నగర్ కాలనీ నుండి రాజనగరం రోడ్డు వరకు ఇండస్ట్రియల్ ఏరియా గా ఉన్న దానిని ప్రజల అభ్యర్థన మేరకు తొలగించి నివాసయోగ్యం జోన్ గా మార్చే జీవో ను మంత్రి తీసుకువచ్చారు. కానీ వనపర్తి లో కొందరు లైసెన్స్ సర్వేయర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి ఆ జీవోను తూట్లు పొడిచేలా, ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారని, ఉదాహరణకు రాజనగరం రోడ్డు లోని 137/%ది% లో మళ్లీ ఇండస్ట్రియల్ జోన్ గా చూయించి నకిలీ ఎల్ అర్ ఎస్ రసీదులు సృష్టించి 25 లక్షల ఫైల్ ను, లంచాలు తీసుకుని 12 లక్షలు మాత్రమే ప్రభుత్వానికి చెల్లించేలా కమర్షియల్ బిల్డింగ్ పర్మిషన్ తీసుకోకున్నారు. ఇలాంటి మోసాలు వనపర్తి లో చాలా జరుగుతున్నాయని, వాటి వల్ల ప్రభుత్వానికి నష్టం చేకూరుతుందని, అది ప్రజలందరికీ భారం పడుతుందని ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ చెప్పారు. కలెక్టర్ అధికారులపై వెంటనే చర్య తీసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని పెరగేలా చూడాలని, వనపర్తి లో ఇచ్చిన పర్మిషన్ లను తిరిగి పరిశీలన చేయాలని లేనియెడల హెడ్ ఆఫీస్, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కి ఫిర్యాదు చేయడంతో పాటు తగిన సాక్షాదారులతో ప్రైవేట్ కేసు నమోదు చేస్తామని, ప్రజల భాగస్వామ్యంతో ఇలాంటి అరాచకాలను అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిలదీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు కురుమూర్తి, గంధం సుమన్, రమేష్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలి : రిజ్వాన్ భాషా

**కోడ్ అమలులోకి వచ్చిన 24 గంటల్లో నిబంధనలు అమలుపరచాలి**



వరంగల్, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కమిషన్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఈఆర్వో, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. సోమవారం బల్దియా కౌన్సిల్‌హాల్‌లో ఎన్నికల కోడ్‌పై అధికారులు, సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. కోడ్ అమలులోకి వచ్చిన 24 గంటలలో బల్దియా పరిధి లోని ప్రభుత్వ విశ్రాంత గృహాలు, పాఠశాలలు, విద్యాసంస్థలపై ఉన్న జెండాలు, బ్యానర్లు, పోస్టర్ లు, పెయింటింగ్‌లు వెంటనే తొలగించాలని చెప్పారు. పరకాల నియోజక వర్గానికి చెందిన 3 డివిజన్లు, వర్ధన్నపేట కు చెందిన 13 డివిజన్ లు, వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజక వర్గాలలో మొత్తం డివిజన్లు బల్దియా పరిధిలోకి వస్తాయని వివరించారు. కోడ్ అమలులోకి వచ్చిన 48 గంటల్లో పబ్లిక్ స్థలాలు, పార్క్‌లు, సమావేశ స్థలాల్లో పార్టీలకు చెందిన రాతలు, పెయింటింగ్స్ గోడలపై ఉంటే వెంటనే సున్నం వేయించాలని తెలిపారు. 72 గంటలలో పబ్లిక్ స్థలాల్లో, ప్రైవేటు ప్రాపర్టీస్, అపార్ట్మెంట్‌లు, సూపర్ మార్కెట్ లు, షాపింగ్ మాల్స్, ప్రైవేటు పాఠశాలల పై రాజకీయ పార్టీలకు చెందిన సమాచారం తొలగించాలని ఆదేశించారు. బల్దియా సిబ్బంది పార్టీల కండువాలు, జెండాలు ధరించడం, ఎన్నికల సమావేశాల్లో, ర్యాలీల్లో పాల్గొనడం నిషిద్ధమని తెలిపారు. ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. బిల్ కలెక్టర్, ఆర్.ఐ లు, ఆర్.ఓ లు, డిప్యూటీ కమిషనర్ లు పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంజనీరింగ్ అధికారులు అగ్రిమెంట్ పూర్తి అయి, టెండర్ ప్రక్రియ పూర్తి అయి గ్రౌండ్ ఐన అభివృద్ధి పనులు కొనసాగించాలని వీటికి సంబంధించిన పూర్తి సమాచారం ను ఎస్.ఈ.లు తనకు అందజేస్తే డేటా బేస్ ద్వారా ఎన్నికల సంఘానికి నివేదించడం జరుగుతుందని, ఎన్నికల నిబంధన ప్రకారం ఎలాంటి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించ కూడదని,ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే పెనాల్టీ విధించబడుతుందని ఈ సందర్భంగా ఈఆర్వో అన్నారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈలు కృష్ణ రావు,ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రెటరీ విజయ లక్ష్మి, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్, హెచ్ఓరమేష్, టిపిఆర్ఓ బి రాజేష్ కుమార్, డీసీపీ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి విలేకరికి ఇంటి స్థలాలు కేటాయించాలి

**- రెండుసార్లు విలేకరుల సమావేశంలో ఇచ్చిన మాట ఎటుపాయే**

**- విలేకరుల ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి**

**- వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము**



వనపర్తి టౌన్, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యలపై కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బచ్చు రాము మాట్లాడుతూ, గతంలో మంత్రి తమ నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అక్రిడేషన్ కార్డ్ ఉన్నా లేకున్నా ప్రతి జర్నలిస్టుకు ఇట్టి స్థలాలు ఇస్తామని మరియు ప్రతి దళిత జర్నలిస్టులకు దళిత బంధం ఇస్తామని మంత్రి తెలిపారు. కానీ కొంతమంది జర్నలిస్టులకు మాత్రమే ఇంటి స్థలాలు ఇవ్వడం ఇంతవరకు న్యాయమన్నారు. ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు ఇచ్చి న్యాయం చేయాలని లేకపోతే నిరసనలు ధర్నాలు బిజెపి ఆధ్వర్యంలో చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామన్న, వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి మాజీ కౌన్సిలర్ జ్యోతి, గోపాల్పేట్ మండల అధ్యక్షులు అరవింద్ రెడ్డి, వనపర్తి జిల్లా దళిత మోర్చా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**



వనపర్తి టౌన్, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): రాష్ట్ర శాసనసభ ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించిన దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభోత్సవాలకు సభలకు ఎన్నికల కమిషన్ ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగస్తులు ఎలక్షన్ కమిషన్ పరిధిలోకి వస్తున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. మొదటి 24 గంటలు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో అనుమతి లేని వాల్ రైటింగ్స్, పోస్టర్స్ కటౌట్స్ వంటివి ఉంటే వెంటనే తొలగించి నివేదిక సమర్పించాలని కోరారు. ఇతర పబ్లిక్ ఆస్తులపై ఉండే అనుమతి లేని పోస్టర్లు కటౌట్లు పోస్టర్ల వంటివి వెంటనే తొలగించాలని ప్రభుత్వ శాఖ అధికారులను సూచించారు. మండల ప్రజా పరిషత్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు తహసిల్దారులు ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా 24 గంటల నివేదిక 48 గంటల నివేదిక 72 గంటల నివేదిక ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నివేదించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రకటన వెలువడిన రోజు నుంచి ఎన్నికలు పూర్తయ్యేంత వరకు ప్రభుత్వ ఉద్యోగులు ఎవరికి సెలవులు ఉండవని తెలియజేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో అనుమతి లేని పోస్టర్లు గోడల పై రాతలు క్యాలెండర్ల వంటివి తొలగించి 24 గంటల్లో జిల్లా ఎన్నికల అధికారికి నివేదిక సమర్పించాలని ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన ఆర్.పి. యాక్ట్ కింద చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్డీవో పద్మావతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు



**- సంయుక్తంగా సన్మానించిన ఎంఇఎఫ్ మరియు బీసీ సంఘం నేతలు**

రాజాపేట, అక్టోబర్ 09తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ విడుదల చేసిన ఫలితాల్లో రాజపేట మండలానికి చెందిన 15 మంది అభ్యర్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం మరియు మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో కానిస్టేబుల్ అభ్యర్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయా సంఘాల నేతలు జూకంటి ప్రవీణ్ కుమార్, ఇంజ మహేష్ లు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రభుత్వం ఎన్ని అటంకాలు సృష్టించిన ఈ ప్రాంతం నుండి సుమారుగా 15 మంది వరకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం తీసుకున్న అసమర్ధ నిర్ణయాల వల్ల కానిస్టేబుల్ అభ్యర్థులు తీవ్ర గందరగోళానికి గురి చేశాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి ప్రస్తుత పోటీ ప్రపంచంలో నెగ్గడం చిన్న విషయం కాదన్నారు. విద్య ద్వారానే అందమైన జీవితం ఉంటుందనీ వారన్నారు. జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఈ ప్రాంతానికి మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజ స్టీవెన్సన్, పట్నం రాజు, కానిస్టేబుల్ అభ్యర్థులు గుర్రాల కరుణాకర్, వారణాసి ఉపేందర్, పండుగ బాబు, సోనీ, పాతర్ల వెంకటేష్, ప్రకాష్ నాయక్, నరేష్, సంపత్, హనుమంతు నాయక్, కొండరాజు, అనిల్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్ సరిత

యాదగిరిగుట్ట రూరల్, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): మండలంలోని జంగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని గ్రామ సర్పంచ్ గుండ్ల సరిత మల్లారెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారాధ్యంలో గ్రామ అభివృద్ధి చెందుతున్నాయని గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుంటి శ్రీశైలం, వార్డు సభ్యులు మమత, మంజుల, సుమతమ్మ, రామాచారి, నరసింహ, బాలమణి, నరేష్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మయ్య, గ్రామ కో ఆప్షన్



సభ్యులు సోములు, వెంకటేష్, శ్వేత, పద్మ, గ్రామ పెద్దలు, రాజయ్య, జహంగీర్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు కేటీఆర్ భయపడుతున్నారు

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

## వైయస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్

పరకాల, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): పరకాల నియోజకవర్గ కేంద్రంలో సోమవారం కేటీఆర్ బహిరంగ సభ ఉన్న సందర్భంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాల పెల్లి మల్లేశం గౌడ్ ని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉ ంచడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షాలపై అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న రాష్ట్రంలో కెసిఆర్ ఒక నియంతలాగా పరిపాలిస్తూ ప్రజా ఆదరణ కలిగినటువంటి వైస్ షర్మిల పెట్టినటువంటి వైఎస్ఆర్





తెలంగాణ పార్టీని భూస్థాపితం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో ఉన్న అటువంటి కార్యకర్తలను నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పరకాలలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి వచ్చేటువంటి ఆదరణను చూడలేకనే ఈ యొక్క అక్రమ అరెస్టులని మల్లేశం గౌడ్ అన్నారు.

# అడుక్కుంటే ఇచ్చేది బిచ్చం - కొట్లాడుతూ వచ్చేది హక్కు



వనపర్తి, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలో ముదిరాజ్ భవనంలో నిన్న జరిగిన హైదరాబాద్ సికింద్రాబాద్ పరేడు గ్రౌండ్ లో ముదురాజుల ఆత్మ గౌరవ సభకు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల నుండి విచ్చేసి ముదిరాజులకు ధన్యవాదాలు. అడుక్కుంటే ఇచ్చేది బిచ్చం- కొట్లాడితే వచ్చేది హక్కు. మన బతుకులతో చలగాటం మాడి మనల్ని అణిచివేసే పాలకులకు మరియు పార్టీలకు ముదిరాజుల సత్త తెలవాలంటే ఇంటిల్లిపాది ప్రభంజనంలా తరలివచ్చి మన సమస్యలపై శంఖారావం పూరించిన ముదిరాజు సోదరులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. హైదరాబాదు సికింద్రాబాద్ లో ముదిరాజుల ఆత్మ గౌరవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ముదిరాజ్ మహాసభ జయప్రదము చేయడానికి కృషిచేసిన రాష్ట్ర ముదిరాజు అధ్యక్షులు చొప్పరి శంకరన్న, మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు జింకల కృష్ణయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, ముదిరాజు సోదరులకు అందరికీ పేరుపేరునా నమస్కారాలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో పాల్గొన్న ముదిరాజు నాయకులు జింకల కృష్ణయ్య, నందిమల్ల తిరుమలయ్య, సీతారాములు, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రమల్యం, వనపర్తి ముదిరాజ్ సంఘం నాయకులు వెంకటస్వామి, కోటి రాములు, సంఘము శ్రీ వెంకటేష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



పాలేరు, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ నూతన పాలక కమిటీ ఎన్నిక ఈఓ సమత సమక్షంలో కొలువుతీరింది. నూతన ఆలయ చైర్మన్ గా బత్తుల ఉప్పయ్య, కమిటీ సభ్యులుగా గోపే రాము, కొత్త పుల్లారెడ్డి, కన్నెబోయిన రేణుక, తంగెళ్ళ నరసయ్య ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఉపేంద్ర చారి, దాసరి బాలకృష్ణ, కందుల రవి, గోపే చిరంజీవి, ఎస్.కె రంజాన్, శీలం రవి, నరసింహ రావు ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్సే



## మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్

ఆలేరు, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్ అన్నారు. మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా గ్యారంటీ కార్డుతో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన స్కీములు అధికారంలో రాగానే అమలవుతాయన్నారు. రాష్ట్రంలోని ప్రజలు బిఆర్ఎస్ పాలనలో విసుగుచెంది ఉన్నారని అన్నారు. ఆలేరులో బీర్ల ఐలయ్య భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, ఉపాధ్యక్షులు శివ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి రాహుల్ నాయక్, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి కిరణ్, రాజేష్ నాయక్, ఈరసరపు రాజు, రమేష్, కార్తీక్, సాయి నాయక్, విజయ్, తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**– ఆపన్న హస్తం అందించిన మేఘారెడ్డి**

**– భరోసా పథకం క్రింద రూ.5000/– రూపాయలు**

వనపర్తి టౌన్, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణం 1వార్డ్ రాయిగడ్డ దాసరి గోవిందమ్మ మరణించగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నేత మేఘారెడ్డి దృష్టికి తీసుకువెల్లగా మానవతా దృక్పథంతో స్పందించిన నేత దహణ సంస్కారాల నిమిత్తం మేఘన్న భరోసా పథకం క్రింద రూ.5000/– (అయిదు వేలు) ఆర్థిక సహాయం ప్రకటించగ ఇట్టి సహాయాన్ని మృతుని ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో



దాసరి కృష్ణయ్య, నందిపేట తిరుపతయ్య, టిఎంఆర్ యువసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న కరాటే మాస్టర్ మహేష్





పెబ్బేరు, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని చెలిమిల్లకు చెందిన మాస్టర్ మహేష్ కరాటే లో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణంలో నిర్వహించిన దివంగత గోనెల సింహయ్య మెమోరియల్ ఆల్ స్టైల్స్ కరాటే పోటీల్లో చాంపియన్షిప్ గోల్డ్ మెడల్ సాధించి గ్రాండ్ ఛాంపియన్షిప్ ట్రోఫీ కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా మాస్టర్ మహేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో ఆత్మరక్షణకై కరాటే చాలా అవసరమని, సమాజంలో జరుగుతున్న ఘోరాలను అరికట్టేందుకు ప్రతి పౌరుడు తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలన్నారు. అనంతరం కరాటే ఛాంపియన్షిప్ గోల్డ్ మెడల్ సాధించిన మాస్టర్ మహేష్ ని గ్రామ ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# బిఆర్ఎస్ బూత్ కమిటీల నియామకం







రాజపేట, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన బూత్ కమిటీల గ్రామాలు పుట్టగూడెం కొండారెడ్డి చెరువు పాముకుంట మొల్లగూడెం సింగారం జాల కుర్రారం బూరుగుపల్లిలో బూతు కమిటీల నియామించారు.

ఈ కమిటీకి ముఖ్య నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, విజిలెన్స్ సందిల భాస్కర్ గౌడ్, విద్యార్థి విభాగ అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, ఆడెపు శ్రీశైలం, సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, గౌటే లక్ష్మణ్, ఎర్రగోగుల జశ్వంత్, గంధమల్ల సురేష్, ఎర్రగోగుల రాజు, కోయ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం



రామన్నపేట, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): పట్టణానికి చెందిన దాసరి రజని రెక్క ఆడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం పదేళ్ల క్రితం తండ్రిని కోల్పోయినారు నలుగురు కుమార్తెలలో మూడవ కుమార్తె దాసరి రజని తన తల్లికి చేదోడు వాదోడుగా ఉంటూ డిగ్రీ పూర్తి చేసి పట్టుదలతో చదివి కానిస్టేబుల్ పరీక్ష రాశారు ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ తుది ఫలితాలలో టీఎస్ ఎస్పీ కానిస్టేబుల్ గా అర్హత సాధించారు. ఈ సందర్భంగా హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్, హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కె చాంద్ శాలువాతో సత్కరించారు. తన వంతుగా ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాదని దాసరి రజిని నిరూపించారని మహిళలు స్వాశక్తితో ఎదగాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బెడద లింగస్వామి, పెండెం రవి, గుండ్లపల్లి బాలయ్య, ఎండి లతీఫ్, మాంద్ర రామచంద్రం, ఆళ్ల బాలకృష్ణ, ఎండి యాకూబ్, ఎస్ శ్రీనివాస్, దండిగ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కిషన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

**– మొండిగౌరెల్లి సర్పంచ్ బండిమీది కృష్ణ**

**– అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

యాచారం, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మొండిగౌరెల్లి సర్పంచ్ బండిమీది కృష్ణ మాదిగ అన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో ఎస్ డి ఎఫ్ నిధులు అండర్ డ్రైనేజీ 4 లక్షలు, సీసీ రోడ్డు 6 లక్షలు మొత్తం 10 లక్షల రూపాయలతో పనులకు ప్రారంభించారు. ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. అభివృద్ధి,సంక్షేమం వైపే ప్రజలు



ఉన్నారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీటీసీ తాండ్ర లక్ష్మమ్మ,వార్డు సభ్యులు మొగిలి అంజమ్మ, కుంటి రేణుక పాండు, సెక్రటరీ రాంబాబు, గ్రామప్రజలు కృష్ణయ్య, రవీందర్, మేకల యాదయ్య, గుర్రం షెలమ్మ రెడ్డి, కుంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్



ములుగు, అక్టోబర్ 09 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్ నేరుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (72) దరఖాస్తులు రాగా, అందులో (17) రెవెన్యూ, (19) గృహలక్ష్మి, ( 24) దళిత బంధు, (12) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి ప్రజావాణి వరకు దరఖాస్తు దారుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎల్ డి ఎం రాజ్ కుమార్, డిసి ఓ సర్దార్ సింగ్, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, పశుసంవర్ధక శాఖ అధికారి విజయభాస్కర్, బి డబ్ల్యు ఓ ప్రేమలత, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం

**– బిఆర్ఎస్ యూత్ సెక్రటరీ జనరల్ కరికే మల్లేష్**



ఆలేరు, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): రాబోయే ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని బిఆర్ఎస్ యూత్ సెక్రటరీ జనరల్ కరికే మల్లేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎవరు ఏమి కాకమ్మ కథలు చెప్పిన అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతున్న గులాబీ జెండా ముచ్చటగా మూడోసారి ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# పోషక బియ్యం పంపిణీతో.. అక్రమాలకు అడ్డుకట్ట పడేనా

ధరూరు:తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి పోషకాలు మిళితం చేసిన బలవర్ధక బియ్యం (ఫోర్టిఫైడ్) పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉ త్తర్వులు రావటంతో ఉమ్మడి జిల్లాలో కోటా కింద బియ్యం సరఫరాకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేసుకుంటోంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 9,35,592 తెల్లరేషన్ కార్డులున్న లబ్ధిదారులకు ఈ బియ్యం అందనున్నా యి. మార్చి నెలలో పంపిణీ చేయగా రేషన్ డీలర్ల వద్ద మిగిలిన బియ్యం వెనక్కి రప్పించాలని కమిషనర్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. వాటిని రేషన్ డీలర్లు పౌరసరఫరాల శాఖకు తిప్పి పంపాల్సి ఉంటుంది.

అధికారులతో ఒప్పందం : గతంలో చౌకదుకాణాల నుంచి బియ్యం పొందిన లబ్ధిదారుల్లో చాలా మంది వాటిని వ్యాపారులకు విక్రయించేవారు. కొన్నిచోట్ల లబ్ధిదారు వేలిముద్ర నమోదు చేసి రాగానే డీలర్లు బయటికి తరలించిన సందర్భాలున్నాయి. కొంతమంది మిల్లర్లకు, ఏజెంట్లకు బియ్యం అక్రమ రవాణా దందాగా మారింది. పలు మార్లు పట్టుబడినా, కేసులు నమోదైనా అక్రమ వ్యాపారాన్ని వదలడం లేదు. ఎప్పటికప్పుడు పౌరసరఫరాల శాఖ అధికారులతో ఒప్పందం చేసుకుని దందా సాగిస్తున్నారు.

# పోషకాల బియ్యం.. పింపిణీకి సిద్ధం

భైంసా:పేద ప్రజలలు వివిధ పోషకాల లోపంతో బాధపడుతున్నారు. ప్రధానంగా ఇనుము, ఫోలిక్ ఆమ్లం, బీ-12విటమిన్ లోపంతో అనారోగ్యం పాలవుతున్నారు. ఈ పోషకాల లోపాన్ని అధిగిమించేందుకు ప్రభుత్వం వివిధ చర్యలు చేపడుతుంది. ప్రతి నెలా చౌక దుకాణాల ద్వారా వారికి అందజేస్తున్న చౌక బియ్యానికి పోషకాలను ఫోర్టిఫైడ్ రైస్ కర్నెల్స్(ఎఫ్ఆర్కే) రూపంలో కలిపి ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా అందించేందుకు నిర్ణయించింది. దశల వారీగా ఇదివరకే పలు జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. అందులో భాగంగా నిర్మల్ జిల్లాలో నుంచి దీన్ని అమలు చేయనున్నారు. ఇందుకోసం జిల్లాలోని ఎమ్మెల్ఎస్ (మండల్ లెవల్ స్టాక్) కేంద్రాలకు పోషకాలు కలిపిన బియ్యం చేరవేయగా నిర్వహణాధికారులు ఆయా చౌకధరల దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఎప్పటిలాగే రూపాయికి కిలో బియ్యం చొప్పున ఒక్కొక్కరికి ఆరు కిలోలు అందజేయనున్నారు. బలవర్ధక ముడి పదార్థం. ఇనుము, ఫోలిక్ ఆమ్లం, విటమిన్ బీ–12 వంటి పోషకాలతో బియ్యం ఆకృతిలో ఉండే (కర్నెల్స్)గింజలను తయారు చేస్తారు.

# ఉపాధి పనులకు కూలీలు దూరం

నారాయణపేట:ఉపాధి పనులకు వేలాది మంది కూలీలు దూరంగా ఉంటున్నారు. కూలీ జాబ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆధార్‌తో అనుసంధానం పూర్తిస్థాయిలో కాకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధిహామీ పనుల చెల్లింపునకు కేంద్ర ప్రభుత్వం జాబ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆధార్ అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి నెలాఖరులోగా పూర్తిచేయాలని గడువు విధించింది. కానీ ఇప్పటికీ పూర్తికాలేదు. కూలీల పూర్తి సమాచారం ఎన్ఐసీలో నమోదు చేయడం ఆలస్యమవు తోంది. ఆధార్ అనుసంధానం పూర్తికాని ఉపాధి కూలీలు పనులకు వచ్చినా వేతనం పొందలేని పరిస్థితి నెలకొంది. ఉపాధిహామీ కింద ఒక్కో గ్రామంలో కనీసం 100 మందికి పని కల్పించాలని రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించారు. ఖాతాల ఆధార్ అనుసంధానం పూర్తిస్థాయిలో కాకపోవటం, వేతనం అంతంత మాత్రంగానే వస్తుండటంతో ఒక్కో గ్రామంలో కనీసం 100 మందికి పని కల్పించాలన్న లక్ష్యం కూడా నెరవేరటం లేదు. 25 మంది నుంచి 43 మంది కూలీలే పనులకు వస్తున్నారు. అనుసంధానంపై ముందుగా సమాచారం ఇవ్వకపోవటం, కూలీల ఖాతాలు, ఆధార్, గతంలో పొందిన జాబ్‌కార్డుల సమాచారం సేకరించి తప్పులను సరిదిద్ది ఆన్‌లైన్‌లో నమోద చేయటంలో సమస్యలు తలెత్తినట్లు ఉపాధి హామీ అధికారులు చెబుతున్నారు. చాలా మంది కూలీల వివరాలు పొంతన లేకుండా ఉన్నాయి. ఇదివరకు



పనిచేసిన మహిళా కూలీ పెళ్లి జరిగి మరో గ్రామానికి వెళ్లిపోవడం, అక్కడి చిరునామాతో ఆధార్ అప్‌డేట్ చేసుకోవటం,. ఇంటిపేరు మారడంతో గందరగోళం నెలకొంది. అప్‌డేట్ అయిన ఆధార్ కాకుండా పాత ఆధార్ ఇవ్వడంతో సర్వర్‌లో ఆ వివరాలు కనిపించటం లేదని అధికారులు వాపోతున్నారు. జాబ్‌కార్డు, ఆధార్‌లో పేర్లు ఒకేలా ఉ ంటేనే ఎన్ఐసీ(నేషనల్ ఇన్ఫర్‌మేటిక్ సెంటర్)లో నమోదు చేసేందుకు వీలు ఉంటుందన్నారు. జాబ్‌కార్డులకు ఆధార్ కార్డు మాత్రమే లింక్ చేస్తున్నామని, కానీ వేతనం డబ్బులు పొందాలంటే ఖాతాను ఐకేవైసీ చేసుకోవాలని సూచిస్తున్నారు. మస్టర్‌లో ఒక కూలీ ఆధార్, బ్యాంకు ఖాతా అనుసంధానం జరగకపోయినా మిగతా కూలీల చెల్లింపులు నిలిచిపోయే ప్రమాదముందని చెబుతున్నారు.

# చదువులు సు'దూరమే'..!

జయశంకర్ భూపాలపల్లి :వ్యక్తి ప్రయోజకుడు కావాలంటే చదువు ఎంతో ముఖ్యం.. నేటి ఆధునిక సమాజంలో.. 5జీ యుగంలో.. ఇంకా పాఠశాల విద్య అందడం లేదంటే అతిశయోక్తి కాదు.. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించేది.. జీవితానికి గమ్యాన్ని చూపించేది.. విద్య అంటాం.. మరి మారుమూల గ్రామాల్లో అక్షర సౌరభాలు కరవవుతున్నాయి.. జిల్లాలోని పలిమెల మండలంలో కనీసం పదో తరగతి పాఠశాలలు లేక అరకొర చదువులతో విద్యార్థులు మధ్యలో మానేయాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలో ఒక్క ఉన్నత పాఠశాల కూడా లేకపోవడం గమన్హారం.. మారుమూల ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండాలని.. 2016లో పలిమెలను 8 గ్రామ పంచాయతీలతో నూతన మండలంగా ఏర్పాటు చేశారు. మండలంగా ఏర్పాటై ఆరేళ్లవుతున్నా విద్య విషయంలో ఇక్కడి విద్యార్థులు వెనుకబడే ఉన్నారు. మండల కేంద్రంలో 7వ తరగతి వరకు, ఒక్క పంకెన పాఠశాలలో 8వ వరకు ఉంది. ఆపై స్థానికంగా చదువుకునేందుకు ఉ న్నత పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు 9, 10వ తరగతి కోసం పక్క మండలాలు, పట్టణాల బాట పడుతున్నారు. మండలం ఏర్పాటైనా ఇక్కడ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ఏర్పాటు చేయలేదు. దీంతో తప్పని పరిస్థితుల్లో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఉన్నత పాఠశాల లేకపోవడంతో గురుకులాల్లో చదువుకునేందుకు 5వ తరగతిలోనే ప్రవేశ పరీక్షలు రాస్తున్నారు. సీటు వచ్చినవారు గురుకులాల్లో చేరుతున్నారు. మిగతావారు 8 వరకు చదివి తర్వాత వసతి గృహాలకు వెళ్లడానికి భయపడో, ఆర్థిక స్థోమత లేకనో బడి మానేసే పరిస్థితులు



నెలకొంటున్నాయి. మరికొందరు ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో చేరుతున్నారు. ఏటా మండలవ్యాప్తంగా సుమారు 50 నుంచి 100 మంది విద్యార్థులు 5వ తరగతిలోనే వసతి గృహాలకు వెళ్తున్నారు. కొందరు ప్రైవేటు హాస్టళ్లలో చేరుతున్నారు. గ్రామాల్లో చాలా మంది కూలీకి వెళ్తేగాని పూట గడవని కొందరు తల్లిదండ్రులు పిల్లలను పట్టణాల్లో చదివించేందుకు ఆర్థికంగా లేక బడి మాన్పించి ఇంటి వద్దనే ఉంచుతున్నారు. విద్యార్థులు అర్ధంతరంగా చదువులు ఆపేస్తున్నారు. బాలికలు కొందరు కేజీబీవీలో చేరుతున్నారు. బాలురు మాత్రం ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. ప్రభుత్వం స్పందించి పలిమెల మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థులు, మండలవాసులు కోరుతున్నారు. స్థానికంగా ఎనిమిదో తరగతి చదివాను.. మా పాఠశాలల్లో పై తరగతులు లేవు. పట్టణాలకు వెళ్లి వసతి గృహాల్లో చదువుకునేందుకు అమ్మానాన్నల ఆర్థిక స్థోమత సరిపోక పాఠశాల మానేసి ఇంటి వద్దనే ఉంటున్నాను. పలిమెలలో హైస్కూల్ ఏర్పాటు చేయాలని కోరతున్నాను.

# వేలల్లో దరఖాస్తులు.. మోక్షమెప్పుడు?



నాగర్‌కర్నూల్ :పట్టణ ప్రాంతాల్లో అనధికార ప్లాట్లకు సంబంధించి ప్రభుత్వం 2020లో దరఖాస్తులు తీసుకున్నారు. పెద్ద మొత్తంలో వీటిని స్వీకరించినప్పటికీ ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. దీంతో ఎక్కడికక్కడ క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. మూడేళ్లుగా స్పష్టత కోసం ఎదురు చూస్తున్నారు. 2020లో ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.1000 కట్టించుకున్నారు. ఎల్ఆర్ఎస్ కింద ఈ నగదు వసూలు చేశారు. అలాంటి ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కాకుండా పూర్తిగా నిలిపివేశారు. మరోవైపు అనధికారిక ప్లాట్లను రెగ్యులర్ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించడంతో వేల సంఖ్యలో వెల్లువెత్తాయి. వాటికి ఇప్పటి వరకూ మోక్షం కలగకపోవడంతో ఆర్థికంగా నష్టం వాటిల్లుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరుతున్నారు. జిల్లాలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి పట్టణాలతోపాటు పెద్ద మండలాలు అయిన బిజినేపల్లి, తెలకపల్లి, చారగొండ ప్రాంతాల్లో బాధితులు ఎక్కువగా ఉన్నారు. నాకు ఉన్న ఎకరం భూమిలో కొన్ని ప్లాట్లను విక్రయించాం. మూడేళ్లుగా స్పష్టత కోసం ఎదురు చూస్తున్నారు. 2020లో ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ.1000 కట్టించుకున్నారు. ఎల్ఆర్ఎస్ కింద ఈ నగదు వసూలు చేశారు. అలాంటి ప్లాట్లకు రిజిస్ట్రేషన్ కాకుండా పూర్తిగా నిలిపివేశారు. మరోవైపు అనధికారిక ప్లాట్లను రెగ్యులర్ చేసేందుకు దరఖాస్తులుతర్వాత ఒక్కసారి వాటన్నింటిని నిలిపేశారు. ఎల్ఆర్ఎస్ కింద డబ్బు చెల్లించాను. మూడేళ్లు అవుతున్నా ఎలాంటి స్పష్టత లేదు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో క్రయ విక్రయాలు కాకుండా ఆపేశారు. స్పష్టమైన వైఖరి చెబితే బాగుంటుంది. అలాగే పొలం విక్రయించినా నాకు డబ్బులు వచ్చేవి. అటు ఇటు కాకుండా అయిపోయింది. ప్రభుత్వం దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. డబ్బులు కట్టించుకున్న ప్లాట్లకు రెగ్యులరైజ్ చేయాలి. కచ్చితమైన నిబంధనలు పెట్టి అమలు చేయాలి. డబ్బులు కట్టేందుకు సిద్ధంగా ఉ న్నాం. కానీ ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయడం లేదు. ప్లాటు కొనుగోలు చేసేందుకు 2020లో రూ.5 లక్షలు చెల్లించాను. అంతలోనే ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పి రిజిస్ట్రేషన్లను నిలిపేసింది. ఇప్పుడు డబ్బులు ఇవ్వడం లేదు. అడిగితే ప్రభుత్వం నుంచి స్పష్టత వస్తే రిజిస్ట్రేషన్ చేస్తానంటున్నారు. 2020లో ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తులు చేసుకున్న వాటికి రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సిందే. ప్రభుత్వం అడిగిన వాటికి ఇటీవలే నివేదికలు పంపించాం. చాలామంది వచ్చి వెళ్తున్నారు. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు వచ్చే వరకు తాము ఏం చేయలేం.

# చెంతనే నీరు.. అందని తీరు!

కేసముద్రం:పంట పొలాలకు చెంతనే ఎస్సారెస్పీ డీబీఎం 48 కాలువ నిండా జలాలతో ప్రవహిస్తోంది. అర కిలోమీటరు దూరంలో కాలువ నిండా నీరు ప్రవహిస్తున్నా.. చేతికొచ్చిన తమ పంటలు కళ్ల ముందే నిలువునా ఎండిపోతుండటంతో ఆ రైతుల కన్నీరు పెట్టుకుంటున్నారు. రూ.వేలల్లో పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు చివరి దశలో ఎండిపోతుండటంతో ఆ రైతులు ఆవేదనతో పంటల్లో పశువులు మేపుతున్నారు.. కేసముద్రం మండలం కల్వల గ్రామం శివారులోని రైతులు సాగునీరు అందక అల్లాడుతున్నారు. మూడేళ్లుగా వేసవిలోనూ వ్యవసాయ బావుల్లో పుష్కలంగా నీరు లభించింది. మొక్కజొన్న, వరి పంటలు సాగు చేశారు. అదే ఆశతో ఈ ఏడాది కూడా సుమారు 200 ఎకరాల్లో మొక్కజొన్న, వరి వేశారు. ప్రస్తుతం మొక్కజొన్న గింజపోసే దశ, వరి పొట్ట దశలో ఉన్నాయి. వ్యవసాయ బావుల్లో రోజుకు మూడు గంటలు మాత్రమే నీరు లభిస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఎస్సారెస్పీ కాలువకు తూము ఏర్పాటు చేసి తమ పంటలకు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు. రెండు ఎకరాల్లో వరి, రెండు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. మొక్కజొన్న ప్రస్తుతం పీసు పోస్తుంది. వరి పొట్ట దశలో ఉంది. సుమారు రూ.90వేలు పెట్టుబడి ఖర్చు అయింది.



బావిలో రోజుకు రెండు గంటలు కూడా నీరు లభించడం లేదు. మరో వారం రోజుల ఇదే పరిస్థితి ఉంటే పంట మొత్తం ఎండిపోయే పరిస్థితి ఉంది. ఎస్సారెస్పీ కాలువకు తూము ఏర్పాటు చేసి ఆదుకోవాలి. రెండు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. బావిలో నీరు రోజురోజుకు తగ్గిపోతుంది. మొక్కజొన్న ఎండిపోతుంది. నా వ్యవసాయ భూమికి ఎస్సారెస్పీ కాలువకు అర కిలోమీటరు దూరంలో ఉంది. కాలువ నిండా నీరు ప్రవహిస్తున్నా పంటలు మాత్రం ఎండిపోతున్నాయి. కాలువకు తూము ఏర్పాటు చేసి నీరు అందించాలి.

# విద్యుత్తు బకాయిల పంచాయితీ!

ములుగు జిల్లా: వెంకటాపురం మండలంలోని పర్శికగూడెం గిరిజనులు, విద్యుత్తుశాఖ అధికారుల మధ్య పంచాయితీ నెలకొంది. బకాయి బిల్లులు చెల్లించలేదని గిరిజన గ్రామానికి అర్ధంతరంగా సరఫరాను నిలిపివేయడం వివాదాస్పదమైంది. బిల్లుల వసూలుకు వెళ్లిన అధికారులు మీటర్లకు సంబంధించిన సర్వీసు తీగలను తొలగించడంతో గ్రామస్థులు ఇక్కట్లు పడాల్సి వచ్చింది. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. పర్శికగూడెం గ్రామంలో సుమారు 26 నివాస గృహాలు ఉన్నాయి. ఆ పల్లెకు 30కి పైగా విద్యుత్తు కనెక్షన్లను ఏళ్ల కిందటనే ట్రాన్స్‌కో అధికారులు ఇచ్చారు. గిరిజన ఉప ప్రణాళిక పరిధిలో ఉన్న ఈ గ్రామంలోని వినియోగదారుడు 100 యూనిట్ల లోపు విద్యుత్తును ఉచితంగా వినియోగించుకునేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఆపై వినియోగానికి బిల్లులను చెల్లించాల్సి ఉంది. ప్రతి నెల మీటర్ రీడింగ్ నమోదు చేసి బిల్లులు అందించాల్సిన విద్యుత్తుశాఖ అధికారులు దాదాపు రెండేళ్లుగా ఆ ప్రక్రియ చేపట్టడం లేదని గిరిజనులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతం కావడంతో రెండు నెలలకు ఓ సారి రీడింగ్ నమోదు చేస్తూ వినియోగదారులకు బిల్లులు అందజేస్తున్నట్లు అధికారులు వాదిస్తున్నారు. ఇన్నాళ్లుగా బకాయిలు పేరుకుపోయినా ఎందుకు సమాచారం ఇవ్వలేదనేది ప్రశ్నార్థకం. బకాయి బిల్లుల వసూలుకు గాను విద్యుత్తుశాఖ వెంకటాపురం సబ్ డివిజన్‌కు చెందిన అధికారి, ఉప కేంద్రానికి చెందిన మరో అధికారి, లైన్‌మెన్లు శనివారం గ్రామానికి వెళ్లారు. ఒక్కో ఇంటికి రూ.8 వేల వరకు బకాయిలు పేరుకుపోయినట్లు వెల్లడించారు. రెండేళ్లుగా బిల్లులు ఇవ్వకుండా ఒకేసారి గుదిబండ మోపడంపై గిరిజనులు అధికారులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. పలు నివాసాలకు చెందిన మీటరు సర్వీసు వైర్లను తొలగించి స్వాధీనం



చేసుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో అధికారులు గ్రామానికి సరఫరా అందించే నియంత్రిక వద్ద ఫ్యూజు లను తొలగించారు. రాత్రంతా ఆ పల్లె ప్రజలు అంధకారంలోనే ఉండాల్సి వచ్చింది. వివాదాస్పదంగా మారడంతో సరఫరాను పునరుద్ధరించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అధికారులు చేసిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకుని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేశారు. ప్రతి నెల మీటర్ రీడింగ్ నమోదు చేసి బిల్లులు అందించాల్సిన విద్యుత్తుశాఖ అధికారులు దాదాపు రెండేళ్లుగా ఆ ప్రక్రియ చేపట్టడం లేదని గిరిజనులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతం కావడంతో రెండు నెలలకు ఓ సారి రీడింగ్ నమోదు చేస్తూ వినియోగదారులకురూ.వేలల్లో పేరుకుపోయిన బకాయిలు చెల్లించేందుకు గడువు కోరినా పట్టించుకోలేదు. దురుసుగా వ్యవహరించి తీగలను తొలగించారు. ఈ క్రమంలో వాగ్వాదానికి దిగాం. వెనుతిరిగి వెళుతూ గ్రామానికి పూర్తిగా సరఫరాను నిలిపివేశారు.

## గంగమ్మ లోలోపలికి..

# రైతుల ఆశలు ఆవిరి

జనగామ :జిల్లాలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని భావించిన అన్నదాతలు యాసంగి సీజన్‌లో ప్రధానంగా వరి పంట సాగు చేశారు. సీజన్ ఆరంభంలో ఆశాజనకంగా కనిపించిన భూగర్భ జలాలు నెల రోజుల వ్యవధిలోనే అడుగంటి పోవడంతో బావులు, బోరు బావుల్లో నీటి మట్టం తగ్గిపోయింది. జలాశయాలు, చెరువులు, వాగులు, వంకలు ఎండి పోతున్నాయి. గత యాసంగితో పోల్చితే ఈ ఏడాది నీటి మట్టం బాగా తగ్గిపోయినట్లు భూగర్భ జలశాఖ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాలో గతేడాది జనవరిలో 4.84 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉండగా ఈ ఏడాది జనవరి నాటికి 5.57 మీటర్లకు చేరింది. ఫిబ్రవరిలో మరింత లోతుకు పడిపోయాయి. దీంతో బోర్లలో నీటి లభ్యత తగ్గడం, రిజర్వాయర్ల నుంచి నీటి సరఫరా లేకపోవడంతో వేలాది ఎకరాల్లో వరి పంటలు ఎండిపోతున్నాయి. పొట్ట దశలో ఉన్న వరిపంట ఎండిపోతుండటంతో రైతులు విలవిల్లాడుతున్నారు. వ్యవసాయశాఖ అధికారుల అంచనా మేరకు జిల్లాలో 1.40 లక్షల వరి సాగవుతుందని భావించగా, అందుకు తగినట్లుగానే సాగు విస్తీర్ణం పెరిగింది. ఏటా మార్చి చివరి వారం, ఏప్రిల్ నాటికి భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతాయి. ఇందుకు తగినట్లుగానే మార్చి నెలాఖరు నాటికి పంట చేతికందేలా రైతులు డిసెంబర్ నుంచే వరి నాట్లు వేశారు. అయినప్పటికీ జనవరి చివరి నాటికే భూగర్భ జలాల మట్టం తగ్గిపోయింది. కొన్ని చోట్ల జలాశయాల నుంచి కొంత మేర సాగునీరు అందుతున్నా.. జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట, లింగాలఘనపురం, రఘునాథపల్లి మండలాలకు నీటి పంపిణీ లేక పోవడంతో వేలాది ఎకరాల్లో పంటలు ఎండి పోయాయి. జిల్లాలో ఇప్పటి



వరకు 20వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయినట్లు సమాచారం. పొట్టదశలో ఉన్న వరి పంట మరో 20 రోజుల్లో పూర్తిగా ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట మండలాలకు సాగు నీరందిస్తున్న బొమ్మకూరు, కన్నెబోయినగూడెం జలాశయాల్లో నీటి మట్టం పూర్తిగా తగ్గిపోయింది.

యాసంగి సాగు ప్రారంభం నుంచి నీటి విడుదలకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. మూడెకరాల్లో వరి సాగు చేశా. బోరు, బావి ఆధారంగా వరి నాట్లు వేశా. గత రెండు నెలలుగా వాగు నీరు రావడం లేదు. దీంతో బోరు, బావిలో నీరు ఇంకిపోవడంతో ఎకరంన్నర పొలం ఎండింది. మిగతాది చేతికొస్తదనే నమ్మకం లేదు. పంటలకు పెట్టిన పెట్టుబడులను నష్టపోక తప్పదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాగుకు నీరు వదిలితేనే మా పంటలు చేతికొస్తాయి.

# అగ్ని ప్రమాదాల నివారణకు కసరత్తు

మహబూబ్‌నగర్ : అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక శాఖ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 11 అగ్నిమాపక కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నారు. ఎక్కువ కేంద్రాలు లేకపోవడంతో దూర ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో చేరుకుని ఆర్పివేయలేని పరిస్థితి తలెత్తుతోంది. ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి ఉమ్మడి జిల్లాలో మరో 15 కొత్త కేంద్రాలను మంజూరు చేయాలని అధికారులు ప్రతిపాదనలు పంపించారు. ఇప్పటికే మక్తల్, అలంపూర్ ప్రాంతాలకు అగ్నిమాపక కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. అలంపూర్ కేంద్రానికి స్థలం మంజూరు కాగా, మక్తల్‌లో స్థలం అన్వేషిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం మహబూబ్‌నగర్, జడ్చర్ల, నారాయణపేట, గద్వాల, వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి తదితర ప్రాంతాల్లో అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. అమ్రాబాద్ వద్ద అవుట్ పోస్టు మాత్రమే ఉంది. కొత్తగా మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్ న్యూటౌన్, భూత్పూర్, దేవరకద్ర, పోలేపల్లి పారిశ్రామికవాడ, నారాయణపేట జిల్లాలో కోస్గి, జోగులాంబ గద్వాల జిల్లాలో రాజోలి, అయిజ, ఎర్రవల్లి, ధరూర్, వనపర్తి జిల్లాలో చిన్నంబావి, పాన్‌గల్, నాగర్‌కర్నూల్ జిల్లాలో తెల్కపల్లి, తాడూరు, ఈగలపెంట, బిజినేపల్లి తదితర ప్రాంతాల్లో కొత్తగా అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు



చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి. అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి సరైన శిక్షణ కేంద్రాలు లేవు. కనీసం జిల్లాకు ఒకటైన శిక్షణ కేంద్రం ఉండాలి.

కానీ ఎక్కడా కేంద్రాలు లేవు. ఇళ్లు, దుకాణాలు, ఇతర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పివేయాలో ప్రజలకు తెలియదు. వంట సోడా ఉపయోగించొచ్చన్న అవగాహన లేదు. ఈ నేపథ్యంలో మహబూబ్‌నగర్‌లో రెండు ఎకరాల స్థలంలో శిక్షణ కేంద్రం నిర్మించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. మిగతా జిల్లాల్లో ప్రతిపాదనలను పంపలేదు.

# అడవుల్లో ఇసుక 'తోడే'ళ్లు!



జయశంకర్ భూపాలపల్లి :కాళేశ్వరం ఇసుక రీచులు క్రమంగా బంద్ కావడంతో జిల్లాలో ఇసుక డిమాండ్ పెరిగింది.. భూపాలపల్లి పట్టణంలో నూతన నిర్మాణాలు పెద్దఎత్తున చేపడుతున్నారు. దీంతో ఇసుక అవసరమవుతోంది. దూర ప్రాంతాల నుంచి దిగుమతికి రవాణా ఖర్చులు పెరిగిపోవడంతో స్థానికంగా ఇసుక కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. భూపాలపల్లి సమీప అడవుల్లో వాగులు ఉండటంతో వాటి నుంచి పగలు, రాత్రి అక్రమ తవ్వకాలు చేపడుతూ యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. పట్టణ సమీపంలో తీగలవాగు, చెలిమెల, వడ్లోని వాగు, మల్లంపల్లి స మీపంలోని బొగ్గుల వాగులున్నాయి. అలాగే అడవుల్లో చిన్నపాటి సెల యేళ్లలోనూ ఇసుక నిల్వలుంటాయి. వాటిలోనూ తవ్వి పట్టణానికి తరలిస్తున్నారు. కమలాపూర్, రాంపూర్, దూదేకులపల్లి ప్రాంతాలతో పాటు, మల్హర్ మండలంలోని అటవీ ప్రాంతాల నుంచి పట్టణానికి రవాణా చేస్తున్నారు. ఈ దందా రాత్రిళ్లు ఎక్కువ శాతం జరుగుతోంది. గత నెలలో వారం వ్యవధిలో పోలీసు, అటవీ శాఖ సిబ్బంది 10 ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేశారు. ఇటీవల అటవీ శాఖ అధికారులు ఓ ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అక్రమార్కులు డిమాండ్ పెరగడంతో ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పు రూ.4 వేల నుంచి రూ.6 వేల వరకు విక్రయిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్లకు నంబరు ప్లేట్లు ఉండవు. యథేచ్ఛగా జాతీయ రహదారి మీదుగా తరలిస్తున్నారు. అడవుల్లో ఉదయం అధికారుల పర్యవేక్షణకు వెళ్లి ఆయా బీట్‌లను తనిఖీ చేసుకుని సాయంత్రంలోగా తిరిగొస్తారు. దీంతో ఇసుకాసురులు సాయంత్రం నుంచి రాత్రిళ్లు ఇసుక రవాణా సాగిస్తారు ఏడెనిమిది గంటల వరకు ఇసుక తరలిస్తున్నారు. రాత్రిళ్లు నిఘా పెడితే పట్టుబడే అవకాశం ఉంటుంది. ఇప్పటికే వేసవిని తలపించే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాగుల్లో అక్కడక్కడా ఉన్న నీటితో వన్య ప్రాణులు దాహార్తి తీర్చుకుంటాయి. ఇసుక తవ్వకాలతో నీటి నిల్వలు అడుగంటి వన్య ప్రాణులకు ఎద్దడి ఏర్పడుతుంది.

# ప్రత్యేక నీరు అందేనా?



వనపర్తి :వేసవిలో జిల్లాకు మంచినీటి సమస్య ఎదురవకుండా రూ.300 కోట్లతో చేపట్టిన ప్రత్యేక తాగునీటి పథకం పనులు ఇంకా పూర్తికాలేదు. నిర్దేశించిన రీతిలో అన్నింటినీ పూర్తిచేసి వేసవిలో శుద్ధిచేసిన నీటిని ఇంటింటికీ సరఫరా చేయాలని మంత్రి నిరంజన్‌రెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈనెల 8న జిల్లా కలెక్టరు తేజస్ నందలాల్ పవార్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి గోపాల్‌పేటలో జరుగుతున్న పథకం పనులను పరిశీలించి, నెల రోజుల్లోగా అన్ని పనులూ పూర్తిచేయాలని గట్టిగా చెప్పారు. దీంతో జిల్లాలోని సుమారు 400 ఆవాసాలకు మంచినీటిని సరఫరా చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే నెల రోజుల్లోగా పనులు పూర్తవుతాయా లేదా అన్నదే సమస్య. అక్కడక్కడా మిగిలిపోయిన పైపులైను పనులను ఇంకా పూర్తిచేయడానికి, నీటిశుద్ధి ప్లాంట్లలో నిర్మాణాలు పూర్తికావడానికి ఇంకా సమయం పట్టే అవకాశం కన్పిస్తోంది. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు గోపాల్‌పేట, పెద్దమందడి, ఖిల్లాగణపురం, ఆత్మకూరు, అమరచింత, రేవల్లి, కొత్తకోట, మదనాపురం తదితర మండలాలకు రామన్‌పాడు జలాశయం నుంచి మంచినీటిని సరఫరా చేస్తున్నారు. రామన్‌పాడు, కానాయపల్లిల్లో ఉన్న ప్లాంట్లలో నీటిని శుద్ధిచేసి, అక్కడి నుంచి గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. అయితే వేసవి కాలంలో జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గిపోవడం వలన తాగునీటి పథకాలకు నీటి సరఫరా సాధ్యంకావడం లేదు. వేసవిలో ఈ గండం నుంచి గట్టెక్కేందుకు వనపర్తి జిల్లాకు మరో తాగునీటి పథకం అవసరమని భావించిన మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్యమంత్రితో మాట్లాడి, రూ.300 కోట్ల వ్యయమయ్యే ఈ పథకాన్ని తీసుకొచ్చారు. 2020 అక్టోబరు 12న మంత్రి నిరంజన్‌రెడ్డి పెద్దమందడి మండలం బుగ్గపల్లితండా, గోపాల్‌పేటలో నీటిశుద్ధి ప్లాంట్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ ప్రత్యేక పథకం ద్వారానే జిల్లాలోని అన్ని ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేయడానికి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కొత్తగా చేపట్టిన ఈ పథకానికి శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాలను ఎల్లూరు జలాశయం నుంచి తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే ఎల్లూరు జలాశయం నుంచి నీటిని 'మిషన్ భగీరథ' పథకం కోసం రేవల్లి మండలం నాగపూరు వరకు తీసుకొచ్చారు. ప్రత్యేక పథకానికి నాగపూరు నుంచి నీటిని తరలించడానికి ప్రత్యేక పైపులైను నిర్మాణం జరుగుతోంది. నాగపూరులో శుద్ధిచేసిన నీటిని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ముడి జలాన్ని జడ్చర్ల, మహబూబ్‌నగర్‌లకు తరలిస్తున్నారు.

# తల్లీబిడ్డలకు వరం.. జననీ నిరీక్షణ కేంద్రాలు..



ఆదిలాబాద్, : ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మారుమూల ఆదివాసీ గూడేలు, తండాల్లో నివసించే ప్రజలు రవా ణా పరంగా ఇబ్బందులు పడుతున్నారు. వానకాలం లో వాగులు, వంకలు పొంగడంతో రాకపోకలకు అం తరాయం కలుగుతుంది. దీంతో గర్భిణులకు ప్రసవ సమయం వచ్చినప్పుడు ఆస్పత్రులకు చేరుకోలేక తల్లీబిడ్డలు మరణించిన ఘటనలు ఉన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉమ్మడి జిల్లాలో నాలుగు చోట్ల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్, ఆసిఫాబాద్ ఆస్పత్రుల్లో జననీ నిరీక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసింది. వీటిలో గర్భిణుల కోసం ప్రత్యేక బెడ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. గర్భిణులను ప్రసవ సమయం కంటే పది రోజులు ముందుగానే వైద్య సిబ్బంది 102 వాహనాల్లో ఈ కేంద్రాలకు తరలిస్తారు. వైద్యులు గర్భిణుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడంతోపాటు వారికి పౌష్టికాహారం అందజేస్తారు. ప్రసవం అనంతరం వారికి కేసీఆర్ కిట్, తల్లీబిడ్డలకు అవసరమైన మందులు అందజేసి వాహనాల్లో ఇంటివద్ద దించుతారు. మూడేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి ఫలితాలను ఇవ్వడంతో మరికొన్ని బర్త్ వెయిటింగ్ రూంలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మరో 11 పీహెచ్‌సీల్లో బర్త్ వెయిటింగ్ రూంల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్, గుడిహత్నూర్, ఇచ్చోడ, ఝరి, గాదిగూడ, భీంపూర్.. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాకిండి, రోంపెల్లి, గిన్నేధరి, కౌటాల, బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బర్త్ వెయిటింగ్ రూంలు ఏర్పాటు చేయనున్నారు. జననీ నిరీక్షణ కేంద్రాల సంఖ్య 15కు చేరనుండడంతో గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోతాయి.

# నిమ్మగ్రాసం పెంపకమే లక్ష్యం



నారాయణపేట: వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని ప్రభుత్వం సంబంధిత శాఖకు సూచించింది. అందులో భాగంగా పంటల సాగులో ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలతోపాటు సుగంధ ద్రవ్యాల పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా వ్యవసాయశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో రైతన్నలు జిల్లాలో లాభాదాయకమైన నిమ్మగ్రాసం పంటసాగు చేపట్టేందుకు కృషి చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటగా నిమ్మగ్రాసం సాగు చేపట్టి ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నిమ్మగ్రాసం సాగుకు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. పంట సాగుకు అర్జీలు పెట్టుకున్న రైతన్నలు తీరా ఆశించిన స్థాయిలో సాగుకు ముందుకు రావడం లేదు. దీంతో జిల్లా రైతులు ప్రత్యామ్నాయ పంటను అంతంతగానే సాగు చేస్తున్నారు. పంటసాగు, ఆదాయంపై విస్తృతమైన అవగాహన కల్పించడం ద్వారా రైతుల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నారు. జిల్లాలో 11 మండలాలు, 280 గ్రామ పంచాయతీలతో పాటు 74 ఆవాసా గ్రామాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 4.56 లక్షల ఎకరాలు ఉండగా సాగు విస్తీర్ణం 4.40 లక్షలుగా లక్షన్నర మంది రైతన్నలు ఉన్నారు. గతంలో పంట సాగుకు నీటి వనరుల్లేక వర్షాధార పంటలపై ఆధారపడేవారు. దీంతో కంది, పెసర, జొన్న తదితర పంటలను రైతన్నలు ఎక్కువగా సాగు చేసేవారు. రాను రాను సాగునీటి వనరులు మెరుగవుతుండటానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు పెట్టుబడి సాయం అందిస్తుండటంతో సాగుకు యోగ్యంగా లేని భూములను చదును చేసి పంటలసాగు చేపడుతున్నారు. దీంతో సాగు విస్తీర్ణం బాగా పెరుగుతూ వస్తోంది. ప్రభుత్వం సాగులో యంత్ర పరికరాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుండంవల్ల జిల్లాలో వరి సాగు విస్తీర్ణం పెరగడంతో నాలుగేళు ్గా వరి పంట అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో వరిసాగు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుకృషి చేయాలని ప్రభుత్వం సూచించింది. జిల్లా ఉన్నతాధికారులు జిల్లాలో నిమ్మగ్రాసం సాగుకు కృషి చేస్తున్నారు. ప్రణాళిక ఘనం.. సాగు అత్యల్పం : జిల్లాలో వెయ్యి ఎకరాల్లో వరికి ప్రత్యామ్నాయంగా నిమ్మగ్రాసం సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు టెండ్రిల్స్ హెర్బల్ సంస్థ సహకారంతో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఏడాది కిందట నిమ్మగ్రాసం సాగుకు 77 మంది రైతులు 112 ఎకరాల్లో సాగు చేసుకునేందుకు అర్జీలు పెట్టుకున్నారు. రైతులు చాలా మంది ఎందుకో పంటసాగుకు మాత్రం ముందుకు రాలేకపోయారు. ప్రస్తుతం మరికల్‌లో మూడు ఎకరాలు, ఇబ్రహీంపట్నంలో 5 ఎకరాలు, వెంకటాపూర్ రెండున్నర ఎకరాలు, మాద్వారం ఎకరంన్నర, కన్మనూరులో నాలుగు ఎకరాలు, పస్పుల గ్రామంలో రెండు ఎకరాలు కలిపి కేవలం 16 ఎకరాలు మాత్రమే సాగు చేపట్టారు. ఇటీవల మరికల్ మండలం పల్లెగడ్డలో రూ.10లక్షలతో నిమ్మగ్రాసం యూనిట్ నెలకొల్పేందుకు అధికారులు పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. యూనిట్ పనులు పూర్తయితే రైతుల సంఖ్య పెరగడంతోపాటు సాగు ఎకరాలు కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

# ఆగని నిర్మాణాలు.. అక్రమ వసూళ్లు..



మంచిర్యాల:నస్పూర్ పురపాలికలోని 42 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలో అనధికారిక నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో నిర్మాణాలు పూర్తయ్యాయి. పట్టా భూమి పేరుతో ప్రభుత్వ భూమిని రిజిస్టర్ చేసుకుని, 42 సర్వే నంబరులో నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు ఇది ప్రభుత్వ భూమి అని తెలియక కొనుగోలు చేసి మోసపోతున్నారు. కొన్నతర్వాత తలెత్తే ఇబ్బందులు అధిగమించడానికి పెద్దమొత్తంలో అధికారులకు, దళారులకు ముడుపులు చెల్లించాల్సి వస్తోంది. టీఎన్జీఓలకు కేటాయించిన దాదాపు 30 ఎకరాల భూమిపై 2010 నుంచి వివాదం కొనసాగుతోంది. ఇప్పట్లో టీఎన్జీఓ సొసైటీ కింద భూమి పొందిన లబ్ధిదారుల్లో సగం మంది పేర్లు గల్లంతైనట్లు సమాచారం. టీఎన్జీఓలు కానివారు అనేక మంది ఈ ప్రాంతంలో పాట్లు సొంతం చేసుకోగా, మరికొంత మంది ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. జిల్లా పాలనాధికారి కార్యాలయం 42 సర్వే నంబరులోనే ఉండటంతోపాటు, టీఎన్జీఓలకు కేటాయించిన స్థలం కూడా ఇక్కడే ఉండటంతో ఈ ప్రాంతానికి డిమాండ్ ఏర్పడింది. అసైన్డ్ భూములకు రెక్కలు వచ్చాయి. గతంలో తంగేడు చెట్లతో బీడుబారిన భూమి ఒక్కసారిగా చదునైన ప్రాంతంగా మారింది. గతంలో రైతులకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డు భూమిని పట్టించుకోనివారు ఇప్పుడు అది తమదని, ఎప్పటి నుంచో తమ ఆధీనంలో ఉందని ముందుకొస్తున్నారు. మీ భూములు ఇక్కడ లేవని కొందరు, మీ వారసులు నిబంధనలకు విరుద్ధంగా ఎప్పుడో అమ్ముకున్నారని మరి కొందరు వాదిస్తున్నారు. నస్పూర్ పురపాలిక ఆవిర్భవించడానికి కొన్ని నెలల ముందు గ్రామ పంచాయతీ పేరిట పెద్ద మొత్తంలో గృహ నిర్మాణాలకు 42 సర్వే నంబరులో అనుమతులు ఇచ్చారు. వాటిని అడ్డుపెట్టుకుని అప్పట్లోనే నిర్మాణాలు కొందరు చేపట్టగా, మరికొందరు ఇప్పుడిప్పుడే పాత అనుమతుల పేరిట ముందుకొస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణం చేపట్టడానికి అనధికారికంగా నిరభ్యంతర పత్రం ఉద్యోగ సంఘం నాయకులు ఇస్తున్నట్లు సమాచారం. దీనికి రూ. లక్ష చొప్పున వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. నిర్మాణానికి ఎవరూ అడ్డురాకుండా ఇక్కడ సామ్రాజ్యాధిపతిగా వ్యవహరించే వ్యక్తికి రూ. రెండు నుంచి రూ. రెండున్నర లక్షల చొప్పున కప్పం చెల్లిస్తున్నారు. గృహ నిర్మాణం సదరు వ్యక్తికే అప్పగించాలని ఉద్యోగ సంఘం నేతలు బాహాటంగా సమావేశాలు నిర్వహించి చెప్పడం విశేషం. లేదంటే నిర్మాణాలు జరుగవని, అధికారులు అడ్డుకుంటారని ముందుగానే వారు హెచ్చరించడం విశేషం. భవన నిర్మాణానికి చదరపు అడుగుకు ఆయన నిర్ణయించిందే రేటు.. మామూళ్లకు అలవాటు పడిన అధికార యంత్రాంగం ఈ వ్యవహారాన్ని చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందనే ఆరోపణలున్నాయి. ఇటీవల 42 సర్వే నంబరులో ఏకంగా 12 బోర్లు వేయడాన్ని గమనించిన స్థానికులు కొందరు తమ భూములను అక్రమించారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగడంతో.. ప్రత్యర్థి వర్గం అసలు ఇక్కడ వారికి భూమి లేదని, వారి వారసులు గతంలోనే నిబంధనలకు విరుద్ధంగా విక్రయించారని ప్రత్యారోపణలు చేసింది. తెరవెనుక సామ్రాజ్యాధినేత చక్రం తిప్పుతూ బోర్లు వేయడాన్ని అడ్డుకున్న వర్గాన్ని నిలువరించేందుకు మరో వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి జిల్లా కేంద్రంలో భూమి కొరత నెలకొన్న నేపథ్యంలో మంచిర్యాల పట్టణానికి అత్యంత అనువుగా ఉండే 42 సర్వే నంబరులోని విలువైన భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ వైద్య కళాశాలకు, కేంద్రీయ విద్యాలయానికి, ఇతర కార్యాలయాలకు వినియోగించుకోవడానికి అవకాశముంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# అప్రమత్తంగా లేకుంటే ఆయువు తీరినట్లే..!

## నూర్పిడి యంత్రంపై అవగాహన లేక మృత్యుఒడిలోకి



నిర్మల్:జిల్లాలో శనగ పంట కోతలు మొదలయ్యాయి. ఆ పంట నూర్పిడి చేసే సమయంలో అక్కడ పనిచేస్తున్న కూలీలు అప్రమత్తంగా లేకుంటే ఏదో ఒక వైపు నుంచి యంత్రంలో పడి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జిల్లాలో మూడు రోజుల వ్యవధిలో శనగ నూర్పిడి చేసేటప్పుడు యంత్రం వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన కలచి వేస్తోంది. ఉపాధినిచ్చే యంత్రాలు ఊపిరి తీస్తున్నాయి.. మధ్యప్రదేశ్‌లోని శివపూరి జిల్లా కథోరా, మంగోరా పరిసర ప్రాంతాలతోపాటు రాజస్థాన్ నుంచి శనగ సీజన్‌లో నూర్పిడి యంత్రాలతో ఉపాధి నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. కొంత మందికి సొంత యంత్రాలు ఉండగా, మరికొందరు లీజుకు తీసుకుని ఉపాధి పొందుతున్నారు. కూలీలను వెంట తెచ్చుకుని ఉపాధి కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధికి వచ్చిన వలస కూలీలకు నూర్పిడి యంత్రాలపై అవగాహన లేకపోవడం ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కొందరు కూలీలు మద్యం మత్తులో ఉండి పనిచేసేటప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనగ నూర్పిడి చేసే సమయంలో సరైన జాగ్రత్తలు పాటించకపోవడంతో శుక్రవారం ముథోల్ మండలం విఠోలి గ్రామ శివారులో పంట చేనులో శనగ పంట నూర్పిడి చేస్తుండగా యంత్రంలో పడి 22 ఏళ్ల మనీష్, ఆదివారం రాత్రి తానూరు మండలం కార్బల గ్రామ సమీపంలో అదే మాదిరిగా 26 సంవత్సరాల దినేశ్ అనే యువకుడు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉపాధినిచ్చే యంత్రాలు ఊపిరి తీస్తుండటంతో వలస కూలీల్లో ఆందోళన నెలకొంది. శనగ పంట నూర్పిడి చేసే సమయంలో యంత్రం వద్ద కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని భైంసా మండల వ్యవసాయ అధికారి రాంచందర్‌నాయక్ అన్నారు. నూర్పిడి యంత్రం ఆపరేటర్ మినహా ఇతర కూలీలు దగ్గర ఉండరాదు. యంత్రం వద్ద ఉన్న వారు మెడలో రుమాలు, తువాలు వంటి వస్త్రాలు వేసుకోవద్దు. పంట నూర్పిడి చేసే సమయంలో గాలి ఎక్కువగా ఉండటంతో కూలీలు వదులు దస్తులు వేసుకోవద్దు. నూర్పిడి చేసే సమయంలో పంట కాడు అవసరం మేరకు వేస్తూ ఉండాలి. యంత్రం ఆగిన సమయంలో చేతితో కాకుండా కర్ర వినియోగించి కాడును లోనికి పంపించాలి. మద్యం, మత్తు వంటి వాటికి దూరంగా ఉండాలి. యంత్రం వద్ద అతి జాగ్రతంగా ఉంటూ పనులు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

# మొరం క్వారీలుగా మారుతున్న దళిత రైతుల భూములు



ఆదిలాబాద్ : భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన దళితబస్తీ భూములను అభివృద్ధి పనుల పేరిట అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. సామాజిక దృక్పథంతో ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబస్తీ పథకం ఆదిలోనే అబాసుపాలవుతోంది. వ్యవసాయ ఆధారిత దళిత కుటుంబాలకు మూడు ఎకరాల చొప్పున సాగుభూమిని అందించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యం పూర్తిగా నీరుగారిపోతోంది. భీంపూర్ మండలంలో చేపడుతున్న పిప్పల్‌కోటి రిజర్వాయర్ పనులకు సమీపంలో ఉన్న దళితబస్తీ భూముల నుంచే యథేచ్ఛగా మొరం మట్టిని తరలిస్తున్నారు. అజిల్లాలో 2014 నుంచి 2022 వరకు 1883 దళిత కుటుంబాల కు రూ.208 కోట్ల 27లక్షల నిధులతో 4718.34 ఎకరాల వ్యవసాయ సాగు భూమిని ప్రభుత్వం అందించింది. ఈ భూముల్లో పంటలను సాగు చేసుకునేందుకు రైతులకు పెట్టుబడి సహాయం కింద రూ.8కోట్ల లక్షా 18వేలు ఉచితంగా అందించింది. దళిత బస్తీ పథకం అమలులో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి రైతుల్లో అవగాహన కరువవుతోంది. ఎంతో సారవంతమైన నల్లరేగడి భూములను మొరం క్వారీలుగా మారుస్తూ బొందల గడ్డలుగా ఆసరాగా చేసుకుంటున్న బఢా కాంట్రాక్టర్లు మధ్యవర్తుల ద్వారా దళితబస్తీ భూములకు భేరం పెడుతూ లీజు ఒప్పందం చేసుకుంటున్నారు.

# ఇరుకు గదులు.. పంకాలు కరవు



గద్వాల:రాజోలి మండలంలో 37 కేంద్రాలుంటే నాలుగింటికి మాత్రమే సొంత భవనాలున్నాయి. 22 ఇరుకైన, గాలి వెలుతురు సక్రమంగా రాని అద్దె భవనాలు, రేకుల గుడిసెల్లో నిర్వహణ సాగుతోంది. ప్రతి మండలంలోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. దీంతో ఉక్కపోతతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటలకు వచ్చిన చిన్నారులు 4 గంటలకు ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది. భవనాలు ఇరుగ్గా ఉండటం, సొంత భవనాలున్నా పంకాలు(ఫ్యాన్లు) లేకపోవడంతో భోజనం చేసే సమయం, నిద్రించే సమయంలో గాలి రాక అల్లాడుతున్నారు. జిల్లాలో 60 శాతం అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక ఇరుకైన అద్దె గృహాల్లో నిర్వహిస్తున్నారు. 120 కేంద్రాలకు సొంత భవనాలున్నా 80కిపైగా కేంద్రాలకు విద్యుత్తు సౌకర్యం లేదు. ప్రస్తుతం జిల్లాలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండటంతో ఉక్కపోత ఎక్కువైంది. ఫలితంగా కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్‌కుపైగా పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లాలో మూడు ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సాగుతోంది. చిన్నారులకు పోషకాహారం అందించడంతోపాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఆరోగ్యలక్ష్మీ పథకం పేరుతో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా కేంద్రాలకు సరైన భవనాలు లేకపోవడం సమస్యగా మారింది. ఏటా పిల్లలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నా మాతా, శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపట్టడం లేదు. కేవలం ఒంటిపూట నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శ ఉంది. సొంత భవనాలున్న వాటికి విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చినా దాతల సహకారంతో ఫ్యాన్లు వేయించుకుంటామని కొందరు అంగన్వాడీ టీచర్లు చెబుతున్నారు. ఫ్యాన్లు లేకపోవడంతో మధ్యాహ్న భోజనం వేడిగా ఇస్తుండటంతో ఉక్కపోతతో తినలేకపోతున్నారు. అద్దె భవనాలు కావడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. రానున్న రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమై కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కలగానే బహిరంగ వ్యాయామశాల

చొప్పదండి: పురపాలక సంఘం పరిధిలో బహిరంగ వ్యాయామ శాల (ఓపెన్ జిమ్) ఏర్పాటుపై నీలినీడలు కమ్ముకున్నాయి. చొప్పదండిలోని ప్రధాన చౌరస్తాలో దీని ఏర్పాటుకు అంకురార్పణ జరిగినా పనుల ప్రారంభానికి అడ్డుగోడలు తొలగడంలేదు. పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిత్యం యువకులు పలు రకాల క్రీడలతోపాటు వ్యాయామాలు చేస్తుంటారు. రూ.15 లక్షలతో రెండు ఓపెన్ జిమ్ పరికరాలు మంజూరయ్యాయి. ఇది తెలిసి యువకులు ఎంతో సంతోషపడ్డారు. కానీ పరికరాలు వచ్చి నెలలు గడుస్తున్నా ఏర్పాటులో మాత్రం ఇబ్బందులు తప్పడంలేదు.

పాఠశాల క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు పనులు ప్రారంభించగా పక్కనే ఉన్న ఓ సంఘం నాయకులు మైదానంలో తమకు కొంత స్థలం వస్తుందని నిర్మాణాలు చేయకుండా అడ్డుపడ్డారు. నిర్మాణ పనులు కొంత జరగగా వాటిని ధ్వంసం చేశారు. అప్పటి నుంచి స్థానిక యువత, క్రీడాకారులు వివాదాన్ని పరిష్కరించి నిర్మాణాలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. అయినా ఎలాంటి ఉపయోగం లేకుండాపోయింది. జిమ్ పరికరాలు పక్కనే ఉన్న పాఠశాల గదిలో పడేయడంతో అవి కాస్తా తుప్పుపట్టే దశకు చేరుకుంటున్నాయి. నిర్మాణ పనులు చేస్తుండగా ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన నేరస్థులు ఎవరనేది గుర్తించకపోవడంతో క్రీడాకారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. క్రీడా మైదానంలో తమకు కొంత స్థలం వస్తుందని ఓ సంఘం నాయకులు పనులు జరగకుండా అడ్డుపడుతున్నారు.

# బల్దియాలో ట్రేడ్ లైసెన్సుల దందా!

జగిత్యాల :'ఆస్తిపన్ను వసూలులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని ఓ వైపు కలెక్టర్ యాస్మిన్‌బాషా పురపాలక సిబ్బందిని ఆదేశించింది. ఈ మేరకు అన్ని విధాలా చర్యలు చేపట్టాలని సూచనలు జారీ చేశారు. పన్నుల రూపంలో వచ్చే ప్రతి పైసాను సద్వినియోగం చేసుకునేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఓవైపు సూచనలు జారీ చేస్తుంటే ఇంటి దొంగలే ట్రేడ్ లైసెన్సుల జారీని వ్యాపారంగా మలుచుకుంటున్నారు.' వాణిజ్య, వ్యాపారాలకు సంబంధించిన లైసెన్సుల జారీలోనూ బల్దియాలో అక్రమాలు చోటుచేసుకున్నాయి. పట్టణంలో ఎలాంటి వ్యాపారం, వాణిజ్య అవసరాలకైనా బల్దియా ట్రేడ్ లైసెన్సు విధిగా పొందాలి. ఇందుకోసం మీసేవ ద్వారా దరఖాస్తు సమర్పించాలి. పారిశుద్ధ్య విభాగానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది దరఖాస్తుదారుల వ్యాపారాన్ని చదరపు అడుగుల మేరకు లెక్కించి రుసుము నిర్ణయిస్తారు. ఈ మేరకు విధిగా ట్రేడ్ లైసెన్స్ జారీ చేయాల్సి ఉంటుంది. రెండేళ్లలో జారీ చేసిన ట్రేడ్ లైసెన్సుల్లో అత్యధిక శాతం అక్రమాలు చోటుచేసుకున్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 167 ట్రేడ్ లైసెన్సులు, 2022-23లో 250 లైసెన్సులను పురపాలక సంఘం జారీ చేసింది. వీటి ద్వారా 2021-22లో రూ.4.31 లక్షలు, 2022-23లో రూ.6.83 లక్షల ఆదాయం బల్దియాకు సమకూరింది. వాస్తవంగా లెక్కిస్తే ట్రేడ్ లైసెన్సుల రూపంలో మరో మూడు వంతుల ఆదాయం బల్దియా కోల్పోయిందని స్పష్టమవుతోంది. ట్రేడ్ లైసెన్సుల జారీలో 80 శాతం అక్రమాలే కొనసాగుతున్నాయి. మీ సేవతో సంబంధం లేకుండా నేరుగా బల్దియా కార్యాలయంలో సిబ్బందిని కలిసి తమ వ్యాపారానికి సంబంధించి తప్పుడు సమాచారంతో లైసెన్సు పొందుతున్నారు. బల్దియా సూచించిన నిర్ణీత ధరలు కాకుండా ఇష్టారాజ్యంగా నమోదు చేసి సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారు. మూడు, నాలుగు అంతస్థుల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్నా ఒకే అంతస్థుగా చూపి అక్రమాలకు తెరలేపుతున్నారు. ఇందుకోసం వ్యాపారులు, సిబ్బంది ఏకమై రూ.వేలల్లో రుసుము ఎగనామం పెడుతున్నారు. స్థానిక మోచిబజార్‌లో పేరొందిన వస్త్ర దుకాణంలో 5 అంతస్థులకుగాను ఒకే అంతస్థులో 1364 చదరపు



అడుగులను చూపి కేవలం రూ.21,250 ట్రేడ్ లైసెన్సు చెల్లిస్తున్నారు. బైపాస్‌రోడ్డులో ఓ బహుళ అంతస్థులో ఉన్న సూపర్‌మార్కెట్ భవనానికి కేవలం ఒకే అంతస్థు అందులోనూ సింగిల్‌రోడ్డు చూపి రూ.24,960 మాత్రమే రుసుము చెల్లిస్తున్నారు. ఇక జాతీయ రహదారిలోని ఓ బార్ రెండంతస్థులు నిర్వహిస్తూ ఒకే అంతస్థుగా చూపి కేవలం రూ.7 వేలు చెల్లిస్తున్నారు. ఇలా పట్టణంలో వందకుపైగా వ్యాపార సంస్థలు బల్దియా ఆదాయానికి కుచ్చుటోపీ వేస్తున్నాయి. ఇందుకు ఏకంగా బల్దియా సిబ్బందే సహకరించడం గమనార్హం. ఉన్నతాధికారులు విచారణ చేస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. పట్టణంలో ఎలాంటి వ్యాపార, వాణిజ్య అవసరాలకైనా పురపాలక ట్రేడ్ లైసెన్సు తప్పనిసరి. పురపాలక చట్టం-2019 ప్రకారం ఆయా వ్యాపార సంస్థలున్నచోట రహదారి వెడల్పు, వాణిజ్య కొలతల ప్రకారం ప్రభుత్వం ధరలు నిర్ణయించింది. ఈ మేరకు జగిత్యాల పురపాలక సంఘం 31.01.2021లో ఓ తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించింది. సింగిల్‌రోడ్డులో చదరపు అడుగుకు రూ.5, డబుల్‌రోడ్డుకు రూ.6, మల్టీలేన్‌కు రూ.8, బహుళ అంతస్థులకు రూ.10 చొప్పున ధరను తీర్మానం నంబరు 263 ద్వారా నిర్ణయించారు. ఏ వ్యాపారస్థుడైనా తన వ్యాపారానికి సంబంధించి ట్రేడ్ లైసెన్సు పొందాలంటే మీసేవ ద్వారా దరఖాస్తు సమర్పించాలి. ఈ మేరకు పురపాలక పారిశుద్ధ్య విభాగం సిబ్బంది సంబంధిత ప్రదేశానికి వచ్చి వ్యాపారం నిర్వహించే ప్రదేశాన్ని చదరపు అడుగులో లెక్కించి ధర నిర్ణయిస్తారు. ఈ మేరకు రుసుము చెల్లించి ట్రేడ్ లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

# బల్దియా భూమిని అమ్మేశారు?

ఆదిలాబాద్:స్థిరాస్తి వ్యాపారులు చేసే అక్రమాలకు అధికారుల ప్రోత్సాహం తోడైతే అదికూడా సక్రమమే అవుతోంది. రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమైనా ప్రైవేటు పరమవుతుంది. ఆదిలాబాద్‌ను ఆనుకొని ఉన్న జీఎస్ ఎస్టేట్‌లో 5.02 ఎకరాల మున్సిపల్ స్థలానికి ఎసరుపెట్టే యత్నం జరుగుతోంది. అందులో ఇప్పటికే ఎకరం భూమిని అమ్మేసినట్లు తెలుస్తోంది. జీఎస్ ఎస్టేట్ పేరిట 241, 242, 245, 252, 253/1, 253/2, 253/3, 253/4 సర్వే నెంబర్లతో కూడిన 38 ఎకరాల్లో లేఅవుట్‌కు 2005లో డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్(డీటీసీపీ) అనుమతిచ్చింది. దీని ప్రకారం వాణిజ్య భవన సముదాయానికి 1.78 ఎకరాలు, నివాస భవన సముదాయినికి 15 ఎకరాలు, గ్రీన్‌పార్కు ఏర్పాటుకు ఎకరం, రహదారుల కోసం 16 ఎకరాలను వినియోగించాలి. రహదారుల్లోనే రింగ్ రోడ్డు పేరిట 200 అడుగుల రహదా రితోపాటు, సర్వీసు రోడ్డు కోసం ఇరువైపులా 40 అడుగుల చొప్పున 80 అడుగుల కోసం దాదాపు 5 ఎకరాలను లేఅవు ట్ నిర్వాహకులు మున్సిపాల్టీకి గిఫ్ట్ చేసి ఇవ్వగా ఆ భూమి బల్దియా పరిధిలోకి వచ్చింది. ఇది ఆదిలాబాద్ నుంచి జీఎస్ ఎస్టేట్‌కు వెళ్తుండగా కుడివైపున ఉన్న ప్రైవేటు పట్టా భూమిని ఆనుకొని ఉంటుంది. దాదాపుగా రెండు దశాబ్దాల కిందట లేఅవుట్ కావడంతో మున్సిపాల్టీకి గిఫ్ట్ చేసి ఇచ్చిన అయిదెకరాలను ఎవరూ పట్టించుకోలేదు. లేఅవుట్ నిర్వాహకులు అప్పుల ఊబిలో చిక్కుకొని వాటిని తీర్చేందుకు ఆస్తులను కట్టబెట్టే దందా సాగింది. రింగ్‌రోడ్డు కోసం వదిలేసిన భూమిని సైతం తమకు కేటాయించాలని అప్పటి ఎమ్మెల్యే, ఎంపీలతో 2009, 2010, మున్సిపాల్టీ పాలకవర్గంపై ఒత్తిడి చేసినా ఫలితం లేకుండా పోయింది. తరువాత 200 అడుగుల రోడ్డును 100 అడుగులకు కుదించి మిగిలిన భూమి ఇవ్వాలనే బేరసారాలు చేసినా అప్పటి మున్సిపల్ కౌన్సిల్ అంగీకరించలేదు. ఇలా కాదనుకున్నారో ఏమో 2015లో ఆ భూమిని 884/15 దస్తావేజు నెంబరుతో ఎవరికీ తెలియకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న విషయం ఇటీవల బయటికొచ్చింది. అక్కడితో ఆగకుండా ఇటీవల హైదరాబాద్, ఆదిలాబాద్‌కు చెందిన కొంతమంది స్థిరాస్తి వ్యాపారులకు దీన్ని అమ్మేయడంతో విషయం బయటపడింది. జీఎస్ ఎస్టేట్‌ను ఆనుకొని ఉన్న



మున్సిపాల్టీ స్థలాన్ని ఆనుకొని ఉన్న రింగ్ రోడ్డు స్థలాన్ని కాజేసే ప్రయ త్నం జరుగుతుందనే విషయం మా దృష్టికి వచ్చింది. అది ముమ్మాటికీ మున్సిపాల్టీ స్థలమే. అక్రమంగా ఎవరైనా క్రయవిక్రయాలు చేస్తే చట్టపరంగా చర్యలు చేపడతాం. జీఎస్ ఎస్టేట్‌ను ఆనుకొని రింగ్‌రోడ్డు కోసం వదిలేసిన భూమి ఇది. పాత లేఅవుట్ యజమాని నుంచి కొనుగోలు చేసిన స్థిరాస్తి వ్యాపారులు ప్లాట్లుగా చేసి విక్రయించే దందా సాగుతోంది. 80ఇ80 సైజు ప్లాటును రూ.35,20,000, 80ఇ120 సైజు ప్లాటును రూ.52,60,000కు విక్రయించినట్లు విశ్వసనీయ సమాచారం. రింగ్ రోడ్డు కోసం వదిలేసిన భూమి తమ లేఅవుట్ లోనిదేననే విషయం జీఎస్ ఎస్టేట్‌లోని చాలా మందికి తెలియదు. ఇదే ఆసరాగా కొంతమది స్థిరాస్తి వ్యాపారులు అధికారుల అండదండలతో రూ.కోట్ల విలువైన భూమిని కొల్లగొట్టే ప్రయత్నం జరుగుతోంది. జీఎస్ ఎస్టేట్ లేఅవుట్ పాత యజమాని నుంచి స్థిరాస్తి వ్యాపారులు కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన ఒప్పంద పత్రంలోని సారాంశమిది. 241 సర్వే నెంబరు పరిధిలోకి వచ్చే 42,400 స్క్వేర్ ఫీట్ల భూమిని 2005లో మున్సిపాల్టీకి చేసి ఇచ్చిన గిఫ్టును తొలగించి ఇవ్వాలని షరతు పెట్టారు. లేకుంటే పాత యజమానే బాధ్యులని స్పష్టం గా రాసుకున్నారు. అంటే ఇది ముమ్మాటికి మున్సిపాల్టీ స్థలమని అర్థమవుతోంది. ఒకవేళ స్థలాన్ని మున్సిపాల్టీ స్వాధీనం చేసుకుంటే డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలనేది స్థిరాస్తి వ్యాపారుల వ్యూహమనేది తెలియకనే తెలియజేప్పే వాస్తవమిది.

# దళితబంధుపై అధికారుల కసరత్తు



నిర్మల్,:ఈ సారి నియోజకవర్గానికి 1100 యూనిట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే నెల 1వ తేదీనుంచి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నారు.తొలి విడతలో నియోజకవర్గానికి 100మందిని ఎంపిక చేయాలన్న నిబంధన ఉండటంతో.నిర్మల్, ముథోల్‌లలో 100 మంది చొప్పున, ఖానాపూర్‌లోని నాలుగు మండలాల్లో 61 మందిని ఎంపి కచేసి యూనిట్లు స్థాపించారు. తొలి విడతలో ఎంపికచేసిన కొన్ని గ్రామాల్లో అనర్హులు (అధికార పార్టీ నాయకులు, ఉద్యోగుల కుటుంబాలు, రాజకీయ పలుకుబడి ఉన్నవారికి) పథకం వర్తింపజేశారనే ఆరోపణలు వచ్చాయి. నర్సాపూర్(జి) గ్రామంలో అనర్హులకు ఇచ్చారని ఆ గ్రామానికి చెందిన దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసిన విషయం విదితమే. మలి విడతలోనూ ఎంపిక ప్రక్రియ ఎమ్మెల్యేల చేతుల్లో ఉండటంతో ఈసారి ఎవరిని ఎంపిక చేస్తారనే ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుండటంతో.. చాలా మంది దీనిపై ఆశలు పెట్టుకున్నారు. తొలి విడత కొన్ని గ్రామాలకే పరిమితం కావడం.. రెండో విడతలో సంఖ్యను పెంచడంతో ఎక్కువ మంది ఈ సాయం కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. మొదటి విడతలో దళితుల సంఖ్య తక్కువగా ఉన్న గ్రామాలను ఎంపిక చేశారు. ఒకటి, రెండు గ్రామాలు మినహా ఎంపిక చేసిన అన్నింట్లో ఉన్న లబ్ధిదారులందరికీ ఈ పథకం వర్తింప చేయడంతో రాని వారంటూ ఎవరూ లేకపోవడంతో వ్యతిరేకత అంతగా కనిపించలేదు. రెండో విడతలో దళిత కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉన్న గ్రామాలు ఉండటంతో ఎంపిక ప్రక్రియ ఉత్కంఠ కలిగిస్తోంది. గ్రామం యూనిట్‌గా తీసుకుం టారా.. లేదంటే ఆయా గ్రామాల నుంచి కొన్ని కుటుంబాల చొప్పు న పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేస్తారా అనేది స్పష్టత రావడం లేదు. అధికారికంగా ఉత్తర్వులు ఇంకా రానప్పటికీ యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ఈ సారి జిల్లాలో నిర్మల్, ముథోల్ నియోజకవర్గంలో 1100 మంది చొప్పున, ఖానాపూర్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 671 మందిని ఎంపిక చేయనున్నారు. లబ్ధిదారులు 104 అంశాల్లో ఉపాధి నిమిత్తం యూనిట్లు ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. తొలి విడతలో ఎక్కువ మంది వాహనాలు కొనుగోలు చేసేందుకు ప్రాధాన్యమిచ్చారు. అత్యధికులు కార్లు, ట్రాక్టర్లు, ట్రాలీలు, వరికోత యంత్రాలు, సరకులు రవాణాకు వినియోగించే వాహనాలు కొనుగోలు చేశారు. ఇప్పటికే గ్రామాల్లో అవసరానికి మించి వాహనాలున్నాయి. దీంతో కొత్తగా కొనుగోలు చేసినవారికి ఉపాధి లభించని పరిస్థితి. పథకం కింద తొలి విడత ప్రక్రియ సమర్థంగా పూర్తి చేశాం. తొలి విడతలో 261 యూనిట్లు స్థాపించి రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉన్నాం. రెండో విడతపై ఉన్నతాధికారుల నుంచి మౌఖికంగా ఆదేశాలు వచ్చాయి. గ్రామాలు, లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన తర్వాత స్థాపనపై కసరత్తు చేస్తాం

# రాచబాటలో సమస్యల మేట



కేతేపల్లి :విస్తరించిన 65వ నెంబరు జాతీయ రహదారిపై ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల చేయాల్సిన పనులు నేటికీ అసంపూర్తిగా వదిలేశారు. దీంతో వాహనాదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామ శివారులోని నకిరేకల్ బైపాస్ జంక్షన్ వద్ద అండర్ నిర్మించాలని ప్రతిపాదించినా ఆచరణలోకి రాలేదు. మల్లన్నగుట్ల వద్ద ప్రమాదకర కూడలిలో అండర్‌పాస్ నిర్మించాలని స్థానికులు పదేళ్లుగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కొర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, ఉప్పలపహాడ్ గ్రామాల బస్‌స్టేజీల వద్ద జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ప్రతిపాదించిన పనులు ప్రారంభానికి నోచుకోలేదు. రాచబాటలో ప్రతిపాదించిన గ్రామాలలో సర్వీసు రోడ్ల వెంట డ్రైనేజీలను అవసరమైన చోట నిర్మించలేదు. గ్రామాలలో అర్ధాంతరంగా ఆగిపోయాయి. దీంతో వానలు వచ్చిన ప్రతిసారీ ఇళ్లముందు వర్షపు నీరు నిలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి, సూర్యాపేట, చివ్వెంల, మునగాల, నడిగూడెం, కోదాడ మండలాల్లోని 31 గ్రామాల్లో సర్వీసు దారులు ఉన్నాయి. వాటివెంట డ్రైనేజీలు, వీధిదీపాలు ఏర్పాటు చేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఆందోళనలు చేస్తే సంబంధిత అధికారులు, గుత్తేదారులు హామీలు ఇస్తున్నారే తప్ప పనులు మాత్రం చేయడం లేదు. ఉమ్మడి జిల్లాలోని సుమారు పద్దెనిమిది గ్రామాల్లో సర్వీసు రహదారులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. సర్వీసుదారుల ఉన్న బస్‌షెల్టర్‌లు పల్లెలకు దూరంగా ఉండటంతో అవికూడా నిరుపయోగంగా ఉన్నాయి. జాతీయ రహదారి విస్తరణ సమయంలో ప్రభుత్వం, అధికారులు అనేక హామీలు ఇచ్చారు. రహదారి విస్తరణలో స్థానికంగా చేయాల్సి పనులు సూచించాలని గుత్తేదారు సంస్థ, జాతీయరహదారుల అభివృద్ధి సంస్థ వారు కోరారు. వారి సూచనల మేరకు అవసరమైన ప్రతిపాదనలు ఇంజినీరింగ్ నిపుణుల సహకారంతో అందజేశాం. అయినా పట్టించుకునే వారు లేరు. దీంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

# తగ్గిన కొనుగోలు.. కానరాని కాసులు

గజ్వేల్: రెండేళ్లుగా ఆదాయం అంతంత మాత్రమే వచ్చింది. పంటల దిగుబడి పడిపోవడం, కొందరు ఇతర ప్రాంతాల్లోకి వెళ్లి పంటల విక్రయించుకోవటం కారణంగా ఆదాయం రావటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఏడాది కూడా లక్ష్యం నెరవేరలేదు. పంటలను కొనుగోలు చేసే కేంద్రాలు, వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు కొనుగోళ్ల మొత్తంలో చెల్లించే 1 శాతం ఫీజును మార్కెట్లు తమ ఆదాయంగా పరిగణించుకుని ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, అనుబంధ రంగాల పరిధిలో వివిధ అభవృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటారు. గ్రామాల్లో అనుసంధాన రోడ్లు, పశువైద్య శిబిరాలు, మార్కెట్‌యార్డుల్లో వసతుల కల్పన, షెడ్లు, రైతులకు సౌకర్యాలు కల్పిస్తుంటారు. జిల్లాలో మొత్తం 14 మార్కెట్ కమిటీలున్నాయి. 1.50 లక్షల మంది ఏటా రెండు సీజన్లు కలిపి 8.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉత్పత్తులను కొనుగోలు చేస్తోంది. ప్రైవేటు వ్యాపారులు ఉత్పత్తులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి సెస్సు చెల్లిస్తుంటారు. గత వానాకాలం సీజన్‌లో ప్రకృతి సహకరించక పంటల దెబ్బతిన్నాయి. దిగుబడి పడిపోయింది. ఎకరాకు 15 క్వింటాళ్లు రావాల్సిన పత్తి మూడు నుంచి ఐదు క్వింటాళ్లకు తగ్గింది. ధాన్యం, మొక్కజొన్నలు, ఇతర పప్పుదినుసు



పంటల దిగుబడి రాలేదు. ఈ సారి పత్తికి బహిరంగ మార్కెట్‌లో అధిక ధర లభించటంతో సీసీఐ కొనుగోళ్లు నామమాత్రంగా మారాయి. పంటల ఉత్పత్తి పడిపోవటంతో కొనుగోళ్లు లేక మార్కెట్‌కు రావాల్సిన ఆదాయం సరిగా రాకుండాపోయింది. దీంతో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధిపై ప్రతికూలత నెలకొంది. ఈ సందర్భంలో ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. బకాయిలు వసూలు చేసి ఈ ఏడాది లక్ష్యాన్ని చేరుకుంటామని జిల్లా ఏడీఎం రియాజ్ పేర్కొన్నారు.

# జాతీయ రహదారి వెంట నామమాత్రంగా పనులు

సంగారెడ్డి: జాతీయ రహదారి 65 పక్కన ప్రవహిస్తున్న మురుగు కాలువలను తలపిస్తోంది. దీనివల్ల రోడ్డు కుచించుకుపోవడంతో పాటు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రధానంగా ద్విచక్రవాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈనెల 6న సంగారెడ్డి పర్యటనకు వచ్చిన మంత్రి హరీశ్‌రావు ఈ విషయాన్ని గమనించారు. తక్షణం సమస్య పరిష్కరించాల్సిందిగా పంచాయతీ, పురపాలిక అధికారులను ఆదేశించారు. మరోసారి వచ్చేసరికి పూర్తిస్థాయిలో పనులు చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కొన్ని చోట్ల మొక్కుబడిగా పనులు చేసి మధ్యలోనే వదిలేశారు. ఇప్పుడు పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మురుగు ప్రవహించేందుకు పైపులు వేయాల్సిన అధికారులు చాలా చోట్ల తవ్వి అలాగే ఉంచారు. రోడ్డుపై పోసిన మట్టికుప్పల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారమేర్పడింది. కంది చౌరస్తా దాటిన తర్వాత నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సి వస్తోంది. ఈ మధ్యదూరంలో రెండు చోట్ల మలుపులు తీసుకునే అవకాశం ఉంది. వాహనాల వేగం తగ్గించేందుకు వీలుగా సూచికలు, ఏర్పాట్లు ఉండాలి. ఈ దిశగా ఎలాంటి చర్యలు లేవు. ఇటీవల సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ కుమారుడు ప్రశాంత్ ఈ మార్గంలోనే మృత్యువాతపడ్డారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన మంత్రి హరీశ్‌రావు



దృష్టికి అక్కడే ఉన్న కొందరు ఈ విషయాన్ని తీసుకెళ్లారు.

ఈ రోడ్డుకు ఇరువైపులా ఇసుక వ్యాపారం చేస్తున్నారు. రహదారి పక్కనే లారీలు నిలపడం, ఇసుక నింపుతుండటంతో రోడ్డు వెంట ఆ ఇసుక ప్రమాదకరంగా నిలుస్తోంది. పూర్తిగా మట్టితో నిండిపోతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ రెండు కిలోమీటర్ల పొడవునా పనులు పూర్తయ్యేలా చూడాలని, ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# కాలుష్యం తగ్గి.. హరితం సిద్ధించేలా!

జిన్నారం: హైదరాబాద్ మహా నగరానికి చేరువులో జిన్నారం మండలం ఖాజీపల్లిలో 1650 ఎకరాల విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ దత్తత తీసుకొని రూ.2 కోట్ల విరాళం ఇచ్చారు. అటవీ అభివృద్ధి పనుల్లో భాగం గా సీత్రూ వాల్ నిర్మాణంతో పాటు మరికొన్ని పనులు చేపట్టారు. ఈ అడవి పరిధి కిష్టాయపల్లి శివారులోని 25 ఎకరాల్లో అరుదైన మొక్కలు నాటారు. ప్రస్తుతం మరో 25 ఎకరాల్లో ఎస్ఎంఎం ప్లాంటేషన్ కోసం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సుదీర్ఘకాలం నిర్లక్ష్యానికి గురైన అడవిలో వివిధ రకాల మొక్కలు నాటి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం. ఖాజీపల్లి అటవీ ప్రాంతం కూకట్‌పల్లి, బాచుపల్లి, నిజాంపేట, మియాపూర్, చందానగర్‌తో పాటు.. పటాన్‌చెరు, జిన్నారం మండలాల్లోని పారిశ్రామికవాడలకు అనుకూలమైనది. దీంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే ఇటు అడవిని రక్షించుకోవడంతో పాటు



పారిశ్రామికవాడల నుంచి వెలువడే వాయు కాలుష్యానికి విరుగుడు ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఖాజీపల్లి పరిధిలోని కిష్టాయపల్లి ప్రాంతాన్ని ప్రత్యేకంగా ఎంపిక చేసి..అభివృద్ధి చేస్తున్నారు.

# పల్లెల్ని ముంచెత్తుతున్న గుట్కా

మార్కాపురం : జిల్లాలోని మారుమూల పల్లెల్నీ గుట్కా ముంచెత్తుతోంది. న్యాయస్థానం ఉత్తర్వులున్నాయంటూ పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గత కొంతకాలంగా ఉదాసీనంగా ఉండడంతో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. బడ్డీ మొదలు సరకుల దుకాణం వరకు అన్నిచోట్లా అమ్మకాలు సాగుతున్నాయి. ప్రతి నెలా రూ. 10 కోట్ల వరకూ వ్యాపారం జరుగుతున్నా అధికార యంత్రాంగం గుట్కా కట్టడికి తీసుకుంటున్న చర్యలు శూన్యం. జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి రూ.కోట్ల విలువ చేసే గుట్కా, పాన్ మసాలను దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. ఇటు పోలీసులు, అటు ఆహార తనిఖీ అధికారులు పట్టించు కోకపోవడంతో అక్రమార్కులు ఆడింది ఆట .. పాడింది పాటగా మారింది. జిల్లాకు అధిక శాతం బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి గుట్కా వస్తోంది. ఇతర సరకుల మాటున వీటిని తీసుకొస్తున్నట్లు తనిఖీల్లో స్పష్టమవుతోంది. అయితే ఆహార భద్రత అధికారులు కూడా పట్టించుకో



కపోవడంతో పశ్చిమ ప్రాంతంలో అక్రమార్కులు పెద్దఎత్తున విక్రయాలు చేపడుతూ రూ. కోట్లు సంపాదిస్తున్నారు.

తమకున్న పరిచయాలతో పోలీసు, సెబ్ అధికారులను దారిలోకి తెచ్చుకుని కార్యకలాపాలు నడిపిస్తున్నారు. దీంతో సరకు నిల్వ కేంద్రాల వైపు యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**